నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644


**నీలగిరి నిత్యపద్యం**
ఆటవెలది

పండితులకు గాక పామరులకు గూడ
అర్థమవగ నేను సార్థకముగ
పద్యరచనలోన వాడుకభాషను
వాడుచుంటినయ్య వాంఛితముగ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 362 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 28-04-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


# ప్రచారం..పరిసమాప్తం

## పశ్చిమ బెంగాల్‌లో మూగబోయిన మైకులు



- మలి విడతలో 142 స్థానాలకు ఎన్నికలు
- ఈ నెల 29న తేదీన పోలింగ్
- తృణమూల్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు
- ప్రచారంలో మమతా, అమిత్ షా, మోదీ
- మే 4వ తేదీన ఓట్ల లెక్కింపు

కోల్‌కతా,
పశ్చిమ బెంగాల్‌లో సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగిసింది. రాష్ట్రంలో రెండు విడతలుగా పోలింగ్ జరుగుతోంది. తొలి విడత ఓటింగ్ ఏప్రిల్ 23న ముగిసింది. మునుపెన్నడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైంది. దాదాపు 152 నియోజకవర్గాల్లో 93 శాతం ఓటింగ్ నమోదైంది. గత రికార్డులన్నీ బద్దలు కొట్టింది. ఇక మలి విడత -మిగతా 2 లో

## రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

- ధాన్యం కోనే దిక్కుల లేకుండా పోయింది
- బీజేపీ ఎంపి తేజస్వీ సూర్య వ్యాఖ్యలు దుర్మార్గం
- ఒక్కరు కూడా ఎదిరించి మాట్లాడలేక పోయారు
- బీఆర్ఎస్ ఎంపిలు ఉంటే రణరంగం సృష్టించేవారు
- తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).
రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేత కావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్, భాజపా ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లు. -మిగతా 2 లో

# మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

## మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రాధాన్యం

- మహిళలను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపాం
- మహిళాభివృద్ధికి తెలంగాణ బ్రాండ్ కావాలి
- గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నాం
- మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు
- అన్నిరంగాల్లో మహిళా రిజర్వేషన్ల కాంగ్రెస్ ఘనతే
- స్పందన బృందాల ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).
అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు, చిన్నారులకు రక్షణ మొదటి ప్రాముఖ్యతగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ దేశంలో, నగరంలో వీరికి రక్షణ ఉంటుందో.. అక్కడ అభివృద్ధి ఎక్కువగా జరుగుతుందన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో స్పందన బృందాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. -మిగతా 2 లో





## పటిష్టంగా.. రక్షణ వ్యవస్థ

### భారత్ భారీగా ఆయుధాల దిగుమతి

- ఆయుధాల కొనుగోళ్లలో ప్రపంచంలోనే ఇండియాది రెండో స్థానం
- అత్యాధునిక ఆయుధ సంపత్తి కోసం రూ. లక్షల కోట్ల ఖర్చు
- ఆయుధ దిగుమతుల్లో మన వాటా 8.2%

న్యూఢిల్లీ,
జాతీయ రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' నినాదంతో మనం స్వదేశీ తయారీకి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్ఐపీఆర్ఐ) వెల్లడించిన గణాంకాలు చేదు నిజాన్ని వెల్లడిస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా యుద్ధ సామగ్రి దిగుమతుల్లో ఉక్రెయిన్ అగ్రస్థానంలో ఉండగా, శాంతి సమయాల్లోనూ భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా నిలవడం గమనార్హం.

**ఆయుధ దిగుమతుల్లో మన వాటా 8.2%**


అంతర్జాతీయ ఆయుధ మార్కెట్లో భారతదేశం తన ఉనికిని చాటుతోంది. సిప్రీ నివేదిక ప్రకారం.. -మిగతా 2 లో

## నేను రేపిస్ట్‌ను కాను..

- డిన్నర్ షూటర్ మ్యానిఫెస్టోపై ట్రంప్ ఆగ్రహం



2 లో



## కోర్టుపై తనకు నమ్మకం పోయింది

- అందుకే మీరు ఉన్నంత వరకు హాజరు కాను
- ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిపై కేజ్రీవాల్ వ్యాఖ్యలు
- ఈ మేరకు లేఖ విడుదలచేసిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ,
ఢిల్లీ మద్యం విధానం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసును విచారిస్తున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఎదుట హాజరుకావడానికి ఆయన నిరాకరించారు. ఈ మేరకు ఆయన న్యాయమూర్తికి ఒక లేఖ రాస్తూ, కోర్టుపై తనకు 'నమ్మకం పోయిందని' సంచలన వ్యాఖ్యలు చేశారు. తన అంతరాత్మ ప్రభోదం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. 'న్యాయం జరుగుతుందన్న ఆశలు ఆవిరయ్యాయి. అందుకే మహాత్మా గాంధీ చూపిన సత్యాగ్రహ మార్గంలో నడవాలని నిర్ణయించుకున్నాను. వ్యక్తిగతంగా గానీ, కనీసం నా తరపు న్యాయవాది ద్వారా గానీ విచారణకు హాజరుకాను' అని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే, చట్టపరంగా తనకు ఉన్న హక్కుల ప్రకారం ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని ఆయన -మిగతా 2 లో

## ఇష్టం లేకుంటే.. విడిపోవచ్చు

### సహజీవనం నేరం కాదంటూ సుప్రీం కోర్టు సంచలన తీర్పు



- కలిసి ఉండి.. ఆ తర్వాత లైంగిక దాడంటూ కేసులా..
- ఈ పద్ధతి మంచిది కాదన్న జస్టిస్ నాగరత్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).
సహజీవనం విషయంలో సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేనప్పుడు సహజీవన భాగస్వామి నుంచి విడిపోవడం నేరం కాదని స్పష్టం చేసింది. పెళ్లి పేరుతో నమ్మించి తనపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను -మిగతా 2 లో

## ఢిల్లీ కోటలో ఆర్సీబీ జెండా

### 6.3 ఓవర్లలోనే టార్గెట్‌ను ఊదేసిన బెంగళూరు



2లో

# రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన

## తీవ్ర సంక్షోభంలో రాష్ట్ర వ్యవసాయ రంగం



- రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు అధ్వాన్నం
- పంట కొనుగోళ్ల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి
- ప్రజా సమస్యలపై ఇక నుంచి ఉధృతంగా పోరాటం
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).
రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వీటిపై రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించామని తెలిపారు. ప్రతి ప్రజా సమస్యను ఐడెంటిఫై చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే కేసీఆర్ అధ్యక్షతన మరో సమావేశం ఉంటుందని వెల్లడించారు. ప్రజా సమస్యలపై ఇక నుంచి ఉధృతంగా పోరాడాలని నిర్ణయించుకున్నామని చెప్పారు.కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యకవర్గ సమావేశంలో కీలక తీర్మానాలు -మిగతా 2 లో



## మే 4 తర్వాత ప్రమాణస్వీకారానికి 'మళ్ళీ వస్తా'

- బెంగాల్‌లో బీజేపీ విజయంపై మోదీ ధీమా!
- బారక్‌పూర్‌లో మోదీ ఎన్నికల ప్రచారం
- బెంగాల్‌తో తనది ఆధ్యాత్మిక అనుబంధమని వెల్లడి

కోల్‌కతా
బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. తాను మే 4 తర్వాత బీజేపీ ప్రభుత్వ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొనేందుకు మళ్లీ రాష్ట్రానికి వస్తానని ఆయన అన్నారు. బెంగాల్ రెండో దశ ఎన్నికల పోలింగ్‌కు ముందు బారక్‌పూర్‌లో నిర్వహించిన విజయ సంకల్ప ర్యాలీలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 'బెంగాల్‌తో నాకున్న అనుబంధం ఒక శక్తి ఆరాధన లాంటిది. అది నా వ్యక్తిగత ఆధ్యాత్మిక ప్రయాణానికి శక్తి కేంద్రంగా నిలిచింది. బెంగాల్‌కు చెందిన గొప్ప వ్యక్తులు, ప్రజల అపార ప్రేమ నాకు స్ఫూర్తి. ఈ గడ్డపై నేను పొందిన అనుభవాలను నాకు లభించిన గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నాను" -మిగతా 2 లో

## పెట్రోల్.. నో స్టాక్

### తెలంగాణ బంకుల్లో నో స్టాక్ బోర్డులు

- తెరిచిన బంకుల్లో భారీగా క్యూలు
- లీటర్ పెట్రోల్ కోసం గంటల పాటు నిరీక్షణ
- ఏపీలో ఆయిల్ కొరతతో తెలంగాణకు వాహనాలు క్యూ
- పెట్రోల్, డీజిల్ కొరత లేదంటున్న సివిల్ సప్లయిస్ కమిషనర్




హైదరాబాద్,
మిడిల్ ఈస్ట్‌లో టెన్షన్స్ కారణంగా క్రూడ్ ఆయిల్ కొరత కారణంగా దేశ వ్యాప్తంగా ఇంధన సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి పెట్రోల్ కొరత భయాలు పెరుగుతున్నాయి. పెట్రోల్ బంకుల్లో డీజిల్ కొరత.. "నో స్టాక్" బోర్డులు దర్శనమిస్తుండడం తో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కిలోమీటర్ల మేర బారులు రాష్ట్రంలో మరోసారి ఇంధన కొరత వినియోగదారులను ఇబ్బందులపాలు చేస్తోంది. నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని పౌరసరఫరాల శాఖ స్పష్టత ఇచ్చినా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో పెట్రోల్ బంకుల్లో మాత్రం నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. -మిగతా 2 లో

# ప్రచారం..పరిసమాప్తం

మొదటి తరువాయి

పోలింగ్‌లో భాగంగా మిగతా 142 నియోజకవర్గాల్లో బుధవారం జరగనుంది. ఈ నేపథ్యంలో సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఈ నెల 29వ తేదీన పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం తృణమూల్ కాంగ్రెస్-బీజేపీ మధ్య హోరాహోరీగా ప్రచారం జరుగుతోంది. రెండు పార్టీలు కూడా నువ్వా-నేనా? అన్నట్లుగా ఫైటింగ్ చేస్తున్నాయి. అయితే సాయంత్రంతో ప్రచారం ముగియడంతో సమయం తక్కువగా ఉండగా ప్రధాన పార్టీలన్నీ ప్రచారాన్ని ఉధృతం చేశాయి. చివరి సారిగా ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. మొత్తం దేశం వ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, అస్సాంలో ఎన్నికలు ముగిశాయి. బుధవారంతో పశ్చిమ బెంగాల్‌లో కూడా ఎన్నికలు ముగియనున్నాయి. ఎన్నికల ఫలితాలు మాత్రం మే 4న విడుదల కానున్నాయి.


# పటిష్టంగా.. రక్షణ వ్యవస్థ

మొదటి తరువాయి

ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మొత్తం ఆయుధ దిగుమతుల్లో భారత్ వాటా 8.2 శాతంగా ఉంది. 9.7 శాతంతో ఉక్రెయిన్ మొదటి స్థానంలో ఉంది. అయితే, ఉక్రెయిన్ ప్రస్తుతం తీవ్రమైన యుద్ధంలో ఉంది కాబట్టి ఆ స్థాయిలో దిగుమతులు చేసుకోవడం సహజం. కానీ, భారత్ ఎటువంటి ప్రత్యక్ష యుద్ధంలో లేనప్పటికీ సౌదీ అరేబియా (6.8%), ఖతార్ (6.4%) వంటి సంపన్న అరబ్ దేశాలను మించి ఆయుధాలను కొనుగోలు చేస్తోంది. పాకిస్థాన్ (4.2%), జపాన్ (3.9%) వంటి దేశాలు మనకంటే వెనుకబడి ఉన్నాయి.

# నేను రేపిస్ట్‌ను కాను..

## డిన్నర్ షూటర్ మ్యానిఫెస్టోపై ట్రంప్ ఆగ్రహం



వాషింగ్టన్

వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో కాల్పులు జరిపిన నిందితుడి మ్యానిఫెస్టోను ఓ రిపోర్టర్ తన ముందే చదవడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను రేపిస్ట్‌ను కాదని సీబీఎస్ ఇంటర్వ్యూలో తెలిపారు. షూటర్ తన మ్యానిఫెస్టోలో ట్రంప్ రేపిస్ట్ అని పేర్కొన్న భాగాన్ని రిపోర్టర్ తన ముందు చదివిన తర్వాత ట్రంప్ స్పందిస్తూ.. 'నేను రేపిస్ట్‌ను కాను. నేనెవరినీ అత్యాచారం చేయలేదు' అని ట్రంప్ పేర్కొన్నారు.'నిందితుడు మిమ్మల్ని ఉద్దేశించే అలా రాశాడా' అని రిపోర్టర్ ప్రశ్నించినప్పుడు ట్రంప్ సహనం కోల్పోయారు. 'క్షమించండి.. నేను బాలలపై లైంగిక దాడి చేసేవాడిని కాదు. మీరు ఓ రోగి రాసిన చెత్తను చదివారు. నాకు అలాంటి విషయాలతో సంబంధం లేదు. నేను నిర్దోషిని' అని ట్రంప్ అన్నారు. నిందితుడి ఆరోపణలను చదివినందుకు సిగ్గుండాలని రిపోర్టర్‌పై ఆయన విరుచుకుపడ్డారు.

# కోర్టుపై తనకు నమ్మకం పోయింది

మొదటి తరువాయి

స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, సోమవారం విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు కావడంతో హైకోర్టు తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు బెంగాల్ ఎన్నికల వేడి, మరోవైపు కేజ్రీవాల్ చుట్టూ తిరుగుతున్న ఈ న్యాయ వివాదాలు దేశ రాజకీయాల్లో వేడిని పెంచుతున్నాయి.మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌తో పాటు ఇతర నిందితులను ట్రయల్ కోర్టు గతంలో విడుదల చేసింది. దీనిని సవాలు చేస్తూ సీబీఐ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారిస్తున్నారు. అయితే, ఈమె గతంలో కేజ్రీవాల్ అరెస్ట్‌ను సమర్థిస్తూ తీర్పునిచ్చారని, అలాగే ఆమె కుటుంబ సభ్యులకు ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ.. ఈ కేసు నుంచి ఆమె తప్పుకోవాలని కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. గత ఏప్రిల్ 20 ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ కొట్టివేశారు. 'న్యాయమూర్తుల నిజాయతీని లిటిగెంట్లు విచారించలేరు. కేవలం ఊహల ఆధారంగా రీక్యూసల్ కోరలేరు' అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఒక మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి, స్వయంగా న్యాయమూర్తికి వ్యతిరేకంగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. న్యాయవ్యవస్థపై కేజ్రీవాల్‌కు గౌరవం లేదని బీజేపీ విమర్శిస్తుంటే, తమ నాయకుడికి అన్యాయం జరుగుతోందని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు.

# ఇష్టం లేకుంటే.. విడిపోవచ్చు

మొదటి తరువాయి

జస్టిస్ బి.వి. నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. తనకు 18 ఏళ్ల వయసున్నప్పుడు పెళ్లి చేసుకుంటానని నమ్మించాడని, అప్పటికే అతనికి నలుగురు భార్యలున్నా ఆ విషయం దాచిపెట్టాడని బాధితురాలు తెలిపారు. అయితే కోర్టు కేవలం పిటిషనర్ పెట్టిన కేసుపైనే దృష్టి పెడతామని స్పష్టం చేసింది.

**వివాహం కాకుంటే ముప్పే**

వివాహం కాకుండా కలిసి ఉండాలనుకుంటే, అలాంటి సంబంధాల్లో సహజంగానే కొన్ని ముప్పులు ఉంటాయని జస్టిస్ నాగరత్న ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ఏకాభిప్రాయంతో కలిసి ఉండి, బిడ్డను కూడా కన్న తర్వాత ఆ బంధం విచ్ఛిన్నం కాగానే అత్యాచారం వంటి క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదని వ్యాఖ్యానించారు. ఆ బంధం వల్ల పుట్టిన బిడ్డ కోసం మాత్రం మహిళ పోషణ ఖర్చులను కోరవచ్చని సూచించింది. ఒకవేళ వివాహం జరిగి ఉంటే, ఆమె హక్కులు మరింత మెరుగ్గా ఉండేవని జస్టిస్ నాగరత్న అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారాన్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని ఇరుపక్షాలకు సూచించారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన

మొదటి తరువాయి

చేశామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అన్నివర్గాలకు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేశామని పేర్కొన్నారు. అరాచక కాంగ్రెస్ పాలనకు సంబంధించి భేటీలో నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. తెలంగాణలో సబ్బండ వర్గాలు, సకల జనులకు ధన్యవాదాలు చెబుతూ తీర్మానం చేశామని అన్నారు. సమావేశం సందర్భంగా కీలక విషయాలను చర్చించామని తెలిపారు. కేసీఆర్ పార్టీ ఏర్పాటుకు దారి తీసిన పరిస్థితులు వివరించారని పేర్కొన్నారు. రైతుబంధు తీసుకొచ్చి రైతులను ఆదుకోవడాన్ని ఐరాస ప్రశంసించిందని చెప్పారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సరిగ్గా జరగడం లేదని తెలిపారు. ఏ ఆంక్షలు లేకుండా మక్క, జొన్న పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట కొనుగోళ్లు సరైన రీతిలో చేపట్టకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. పంట కొనుగోళ్లు త్వరగా చేసేలా ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడంపై సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోలుస్తూ పార్లమెంటులో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించామని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో బీఆర్ఎస్ లేని లోటు స్పష్టంగా కనిపించిందని అన్నారు. తేజస్వి మాట్లాడిన సమయంలో సభలో ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా అతనితో క్షమాపణలు చెప్పించి ఉండేవాళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీల నిష్క్రియాపరత్వంపై సమావేశంలో నిరసన వ్యక్తమైందని చెప్పారు. బీజేపీ ఉద్దేశపూర్వకంగానే మహిళా బిల్లుకు అడ్డుపుల్ల వేసిందని కేటీఆర్ విమర్శించారు. మహిళా బిల్లుకు మద్దతుగా ఆనాడే బీఆర్ఎస్ తీర్మానాలు చేసి పంపిందని చెప్పారు. మహిళా రిజర్వేషన్లపై కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేశామని తెలిపారు. సర్ పై కూడా కూలంకషంగా సమావేశంలో చర్చించామని కేటీఆర్ తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో 95 లక్షలు, బిహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారని పేర్కొన్నారు. త్వరలోనే తెలంగాణలో కూడా సర్ మొదలు కాబోతుందని వెల్లడించారు. సర్ విషయంలో కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్ దిశానిర్దేశర చేశారని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో దొంగ ఓట్లు సృష్టించి గెలిచారని తెలిపారు.

# మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

మొదటి తరువాయి



తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు పెద్దపీట వేసింది. గతంలో షీ టీమ్స్ ఏర్పాటు చేస్తే.. 'స్టాండ్ విత్ హర్' అని ప్రత్యేక కార్యక్రమం చేపట్టాం. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ పోలీసులు స్పందన పేరుతో మరో కార్యక్రమం తీసుకొచ్చారు. వారికి తక్షణ రక్షణ కోసం ఈ టీమ్స్ పని చేస్తాయి. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ముందుంది అని చెప్పేందుకే నేను ఈ కార్యక్రమానికి హాజరయ్యానని సీఎం అన్నారు. అమెరికా లాంటి దేశాల్లోనే మహిళలకు ఓటు హక్కు వచ్చేందుకు ఎన్నో ఏళ్లు పట్టింది. స్వాతంత్ర్యం రాగానే భారత్‌లో మహిళలకు నెహ్రూ సమాన హక్కు కల్పించారు. ఇప్పుడు అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థాయిల్లో ఉన్నారు. కానీ ఇంకా కొన్ని చోట్ల వారిపై వివక్ష ఉంది. కానీ మనదేశంలో దేశ ప్రధాని గా, లోక్ సభ స్పీకర్ గా, రాష్ట్రాల గవర్నర్లు, న్యాయమూర్తులు గా మహిళలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది.. మహిళా విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చి పరిపాలన లో కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యం చేసిందన్నారు. చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ల కోసం 2013 లోనే బిల్లును కాంగ్రెస్ ఆమోదించిందని గుర్తు చేశారు. ఇప్పటికి కొన్ని విషయాల్లో మహిళలపైన వివక్ష ఉంది.. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే మహిళలకు రక్షణ కల్పించాలి, పిల్లలకు భద్రత ఇవ్వాలని మా ప్రభుత్వం భావించిందన్నారు. స్పందన ద్వారా తక్షణమే బాదిత మహిళలకు మానసిక భద్రత కల్పిస్తారు.. సమస్య వచ్చినప్పుడు నా పక్కన నిలబడుతుందన్న విశ్వాసాన్ని మా ప్రభుత్వం కల్పిస్తోంది.. తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న సందేశం ఇవ్వడం కోసం నేను ఈ కార్యక్రమంలో పాల్గొన్నాను.. సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించడం కాదు.. అసలు సమస్యనే రాకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత మనపైన ఉందన్నారు. మహిళల బాధలో అండగా నిలబడి ధైర్యాన్ని ఇచ్చే సామాజిక బాధ్యత అందరిపైన ఉందని, ప్రభుత్వ ప్రతి సంక్షేమ కార్యక్రమాల్లో మహిళలకు పెద్ద పీట వేస్తున్నాం అని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళలపేరుతో ఇస్తున్నాం.. మహిళకు ఆర్థిక స్వాలంభన వచ్చినప్పుడు కుటుంబం సమాజంలో నిలబడుతుంది..మహిళా సాధికారిత ను అమలు చేయడం ముఖ్యం.. 67 లక్షల మంది స్వయం సహాయక మహిళా సంఘాలకు 60 వేల కోట్ల రూపాయల బ్యాంక్ రుణాలను అందజేశాం.. రాష్ట్రంలోని కోటీ మంది మహిళలకు సారె పేరుతో ఇందిరమ్మ చీరలు ఇచ్చాం.. 28 నెలల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేసింది.. ఉచిత బస్సు ప్రయాణాన్ని పకడ్బందీగా అమలు చేయడం వల్ల ఆడబిడ్డలకు 10 వేల కోట్లు ఆదా చేసుకున్నారు.. స్వయం సహాయక సంఘాలకు 1000 బస్సులను కొనిచ్చి ఆర్టీసీకి లీజు ఇప్పించాం.. 1000. మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్ల ను స్వయం సహాయక మహిళలకు ఇప్పించాం.. ప్రభుత్వ ఆఫీసుల్లో ఇందిరమ్మ క్యాంటీన్లను స్వయం సహాయక మహిళలతో ఏర్పాటు చేయించాం.. అన్ని జిల్లాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలకు భవనాలు ఏర్పాటు చేశామని సిఎం రేవంత్ అన్నారు. నారాయణపేటలో స్వయం సహాయక మహిళా సంఘాలతో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయించాం.. 26 వేల ప్రభుత్వ పాఠశాలల నిర్వహరణను మహిళా సంఘాలకే అప్పగించాం..26 లక్షల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ లు కుట్టే బాధ్యతను స్వయం సహాయక మహిళలకు ఇచ్చాం..హైటెక్ సిటీ దగ్గర 1000 కోట్ల విలువ చేసే మూడున్నర ఎకరాల్లో మహిళా శక్తి స్టాల్స్ ను ఏర్పాటు చేశాం.. అమెజాన్ తో ఒప్పందం చేసుకుని ఆడబిడ్డల తయారు చేసే ఉత్పత్తులను అమ్మే విధంగా చేశాం.. 2034 నాటికి వన్ ట్రిలియన్ , 20247 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గా చేయాలని ప్రభుత్వం లక్ష్యం గా పెట్టుకుందని,ఇది జరగాలంటే మహిళలకు భద్రత ఉండాలని సిఎం అన్నారు. సమాజం నిలబడాలంటే మహిళలు తమ కాళ్లపైన తాము నిలబడాలి.. ఎంత ఆర్థిక ప్రగతి సాధించినా పిల్లలు సరైన దారిలో నడవకపోతే అంతా వృథా.. పంజాబ్ లాంటి రాష్ట్రంలో మన కళ్ల ముందే డ్రగ్స్ వల్ల యువత నిర్వీర్యం అయింది.. వ్యసనాలబారి న పడి ఆ రాష్ట్రం కోలుకోని స్థితిలో ఉంది.. స్కూల్స్ ముందు చిన్న చిన్న దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నారు.. మత్తుకు బానిసలైన వారు, గంజాయి తీసుకుంటున్న వారే ఎక్కువ మంది మహిళలు, చిన్న పిల్లలపైన అకృత్యాలకు పాల్పడుతున్నారు..

ఈగల్ ఫోర్స్ ను మా ప్రభుత్వం తీసుకువచ్చి డ్రగ్స్ పైన కఠినంగా వ్యవహరిస్తోంది.. ఎంత పెద్ద వారు ఉన్నా, సెలబ్రేటీల్స్ ఉన్నా , ప్రజా ప్రతినిధులు ఉన్నా వదలకుండా అరెస్టు చేస్తున్నాం.. ఇటీవల డ్రగ్స్ కేసులో ప్రజాప్రతినిధులను కూడా అరెస్టు చేశాం..

గంజాయి, డ్రగ్స్, మద్యం బానిసల వల్ల జరిగే క్రైమ్స్ పైన పీస్ కమిటీ సభ్యులు దృష్టి పెట్టాలి.. మతకల్లోలాలకే కాకుండా పీస్ కమిటీలను విస్తరించాలి.. పాఠశాలల్లో చేరే సమయంలో డ్రగ్స్ తీసుకోమని సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలి.. డ్రగ్స్ , గంజాయి పైన మాట్లాడాల్సిన అవసరం ఇప్పుడు ఉంది..

డ్రగ్స్ పునరావాస కేంద్రాలను కూడా పెంచుతున్నాం.. బాధ్యతను నిర్వహించకపోతే సమాజానికి అన్యాయం చేసినవాళ్లం అవుతాం.. మత్తును వదిలించాల్సిన అవసరం ఉంది.. ఎంత వారున్నా, సెలబ్రేటీస్ ఉన్నా ప్రజల మధ్య శిక్షిస్తే సందేశాన్ని ఇచ్చి వాళ్లం అవుతాం.. అని అన్నారు. భయం, బాధ్యత లేనప్పుడు విచ్చలవిడితనం వస్తుంది.. దీన్ని ప్రభుత్వం సహించదు.. నేరగాళ్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది.. ఎంత పెద్ద కుటుంబమైనా, రాజకీయ నాయకుడైనా, ఉన్నతాధికారుల కుటుంబమైనా నేను కేర్ చేయను.. డ్రగ్స్ ను నియంత్రించాల్సిందే.. తెలంగాణ రాష్ట్రం అంటే మహిళల రక్షణ కు పర్యాయ పదం గా తీర్చిదిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ఎంపిలు అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, డిజిపి శివప్రసాద్ రెడ్డి, నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.


# రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

మొదటి తరువాయి

కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు. తెలంగాణ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్, భాజపా నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో.. హైదరాబాద్ విషయంలో రాజీ పడాలని సోనియా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు. కానీ.. నేను ఎప్పుడూ రాజీ పడలేదు..అది నా చిత్తశుద్ధి అని కేసీఆర్ అన్నారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా బ్రిటిషర్లు భారత్, పాకిస్థాన్‌ను వేరుచేసినట్టు అత్యంత చెత్త విధానంతో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరుచేశారంటూ తేజస్వి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోనే ఉన్న కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా 16మంది రాష్ట్ర ఎంపీలు ఎవరూ దానిపై కనీసం అభ్యంతరం తెలుపకుండా మౌనంగా ఉన్నారని.. అదే పార్లమెంట్‌లో మన ఎంపీలు ఉండుంటే తేజస్వి సూర్య మాట్లాడిన మాటలకు రణరంగం చేసేవాళ్లు అని పార్టీ అంతర్గత సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ 16 మంది కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణలో పుట్టలేదా? వాళ్లకు తెలంగాణ పౌరుషం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీ తేజస్వి సూర్య అనే వెధవ మాట్లాడిన మాటలను ఎందుకు ఎండగట్టలేదని నిలదీశారు. అదే ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పించేటోళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండి పౌరుషంగా లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగం నుంచి ఇతర అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా నిలబెట్టామని కేసీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం భూముల కబ్జాల్లో నంబర్‌వన్, కూలగొట్టడంలో నంబర్‌వన్‌గా నిలబట్టే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయలేని స్థితిలో చేతకానితనంతో ఉన్నదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లు లేకపోవడం వల్ల రైతన్నలు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే తీవ్రంగా బాధ అవుతుందని అన్నారు. చిల్లర కూతలు, చిల్లర మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి, మంత్రులను చూస్తే జాలి వేస్తుందని అన్నారు. ఇక ఈ అంతర్గత సమావేశంలోనే జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ కార్యవర్గానికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని పార్టీ జనరల్ సెక్రటరీగా ప్రకటించారు.

# ఢిల్లీ కోటలో ఆర్సీబీ జెండా..

- -76 పరుగుల లక్ష్యాన్ని సులభంగా ఛేదించిన ఆర్సీబీ
- -విన్నింగ్ షాట్‌తో మ్యాచ్‌ని ఫినిష్ చేసిన కోహ్లి
- -బెంగళూరులో ఓటమికి రివేంజ్ తీర్చుకున్న ఆర్సీబీ



న్యూఢిల్లీ,

డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ 2026లో తన హవా కొనసాగిస్తోంది. విరాట్ కోహ్లి సొంతగడ్డ మీద ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. బౌలింగ్, బ్యాటింగ్‌లో డామినేషన్ ప్రదర్శించిన ఆర్సీబీ ఢిల్లీ క్యాపిటల్స్ అందించిన లక్ష్యాన్ని పవర్ ప్లే లోపే ఛేదించి రికార్డు క్రియేట్ చేసింది. బెంగళూరు వేదికగా దక్కిన ఓటమికి ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ రివేంజ్ తీర్చుకుంది.అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లు, బ్యాటర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. టాస్ గెలిచిన ఆర్సీబీ బౌలింగ్ ఎంచుకుని ఢిల్లీని చిత్తు చిత్తు చేసింది. జోష్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్ రెచ్చిపోయి బౌలింగ్ చేయడంతో ఢిల్లీ క్యాపిటల్స్ కేవలం 75 పరుగులకే ఆలౌట్ అయిందిఈజీ టార్గెట్‌తో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు కేవలం 6.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఒకానొక దశలో పవర్ ప్లే లోపే ఆర్సీబీ మ్యాచ్ని ముగిస్తుంది అని అనుకున్నారు. కానీ.. మరో మూడు బంతులు అదనంగా తీసుకుని ఆర్సీబీ ఘన విజయం సాధించింది. కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయిన ఆర్సీబీకి విరాట్ కోహ్లి విన్నింగ్ షాట్ కొట్టి విజయాన్ని అందించాడు.కైల్ జెమీసన్ వేసిన తొలి ఓవర్‌లో కేవలం 7 పరుగులు మాత్రమే వచ్చాయి. రెండో ఓవర్‌లో కూడా ఆరు పరుగులే రావడంతో తొలి రెండు ఓవర్లలో ఆర్సీబీ 13 పరుగులు మాత్రమే చేసింది. కానీ.. మూడో ఓవర్ నుంచి రెచ్చిపోయి బ్యాటింగ్ చేశారు. జెమీసన్ ఓవర్‌లో బెతెల్ వరుసగా రెండు సిక్సర్లు కొట్టి అవుటయ్యాడు. బెతెల్ అవుటయ్యే సమయానికి ఆర్సీబీ 27/1గా ఉంది.దేవదత్ పడిక్కల్ ఎప్పుడైతే క్రీజులోకి వచ్చాడు అప్పటి నుంచి బౌండరీల మోత మొదలైంది. నాలుగో ఓవర్‌లో 12 పరుగులు రాగా.. ఐదో ఓవర్‌లో 21 పరుగులు రాబట్టారు. పవర్ ప్లే చివరి ఓవర్‌లో కేవలం 5 పరుగులే రావడంతో విజయం కోసం ఏడో ఓవర్ వరకూ ఆగాల్సి వచ్చింది. నటరాజన్ వేసిన ఏడో ఓవర్‌లో విరాట్ కోహ్లి వరుసగా రెండు సిక్సర్లు బాది మ్యాచ్‌ని ముగించాడు. 6.3 ఓవర్లలోనే కేవలం ఒక్క వికెట్ కోల్పోయి ఆర్సీబీ 77 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. జాకబ్ బెతెల్ 11 బంతుల్లో 20 పరుగులు చేయగా, విరాట్ కోహ్లి 15 బంతుల్లో 23, దేవదత్ పడిక్కల్ 13 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 34 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు.

# మే 4 తర్వాత ప్రమాణస్వీకారానికి మళ్ళీ వస్తా'

మొదటి తరువాయి

అని మోదీ పేర్కొన్నారు.

అదే నా చివరి సభ!

ప్రస్తుత బెంగాల్ ఎన్నికల ప్రచారంలో అదే తన చివరి బహిరంగ సభ అని మోదీ అన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు బీజేపీకి అనుకూలంగా వస్తాయని విశ్వాసం వ్యక్తంచేస్తున్నారు. "ఈ ఎన్నికల్లో ఇదే నా చివరి ర్యాలీ. బెంగాల్‌లో నేను ఎక్కడికి వెళ్లినా, అక్కడ ప్రజల మనోభావాలను నేను గమనించాను. మే 4న ఫలితాలు వచ్చిన తర్వాత, బీజేపీ ప్రభుత్వ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరయ్యేందుకు నేను తిరిగి వస్తాననే నమ్మకంతో వెళు న్నాను." అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రచార కార్యక్రమాల్లో ప్రజల నుంచి తనకు అందిన సందేశాలు, కానుకల గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వాటిని తాను ఎంతో గౌరవిస్తానని తెలిపారు. "బెంగాల్‌లో జరిగిన ర్యాలీలు, రోడ్‌షోల సమయంలో నాకు ఎంతో హృద్యమైన సందేశాలు, చిత్రపటాలను అందించారు. వాటిని నేను ఎప్పటికీ మర్చిపోలేను. కార్యక్రమాలు ముగిసిన తర్వాత రాత్రి వేళల్లో ఆయా చిత్రపటాలను నేను నిశితంగా చూస్తూ, ఆ కళాకారుల భావోద్వేగాలను అర్థం చేసుకుంటాను. నేను ప్రతి సందేశాన్ని, లేఖను చదువుతాను. కొన్నింటిలో మీ బాధ కనిపిస్తుంది, మరికొన్నింటిలో మీ దీవెనలు ఉంటాయి" అని మోదీ చెప్పారు.

నా బాధ్యతలను నెరవేరుస్తా!

ఈ సందర్భంగా దశాబ్దాల తన రాజకీయ ప్రయాణాన్ని మోదీ ప్రస్తావించారు. సంస్కృత, ఎన్నికల బాధ్యతల్లో తాను నిరంతరం నిమగ్నమై ఉన్నానని మోదీ పేర్కొన్నారు. "గత మూడు, నాలుగు దశాబ్దాలుగా నేను దేశంలోని ప్రతి మూలకు ప్రయాణించాను. రాజకీయాల్లోకి వచ్చి, బీజేపీలో చేరినప్పటి నుండి, పార్టీ కార్యకర్తగా నాకు అప్పగించిన ప్రతి బాధ్యతను, ఎన్నికల విధులతో సహా నిర్వహిస్తున్నాను. పగలు, రాత్రి అని గానీ, వాతావరణం ఎలా ఉందని గానీ చూడకుండా నిరంతరం ముందుకు సాగుతుంటాను. నేను ఎల్లప్పుడూ మీ మధ్యనే ఉన్నానని, ప్రశాంతతను పొందుతున్నాను. మీరే నా కుటుంబం" అని ఆయన ఆవేగంగా అన్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలో ఉన్న బారక్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గం, రెండో దశ ఎన్నికల్లో త్రిముఖ పోటీకి సిద్ధమైంది. ఈ జనరల్ సీటులో ప్రస్తుత ఎమ్మెల్యే తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి, సినీ దర్శకుడు రాజ్ చక్రవర్తి పోటీ చేస్తున్నారు. సీపీఐ(ఎం) తరపున సుమన్ రంజన్ బందోపాధ్యాయ బరిలోకి దిగారు. బీజేపీ తరపున కౌశిక్ బాగ్చీ రంగంలోకి దిగారు. ఆయన తరపున ప్రధాని మోదీ ఇవాళ ప్రచారం నిర్వహించారు.

# పెట్రోల్.. నో స్టాక్

మొదటి తరువాయి

ఈ ఇంధన సమస్య ఇప్పటి వరకు పొరుగు రాష్ట్రం ఏపీలోనే ఉండగా తాజాగా తెలంగాణలోనూ క్షేత్రస్థాయిలో ఇదే పరిస్థితి కనిపిస్తుండటం వాహనదారులను ఆందోళనలోకి నెడుతోంది. పలు చోట్ల పెట్రోల్ బంకుల వద్ద నో స్టాక్ అనే బోర్డులు ఏర్పాటు దర్శనం ఇస్తుండటంతో స్టాక్ ఉన్న బంక్ ల వద్ద వాహనదారులు కిలోమీటర్ల మేర బారులుతీరుతున్నారు. మేడ్చల్, శామీర్ పేట మండలాల్లో పలు ప్రాంతాల్లో డీజిల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. ప్రత్యేకంగా ట్రాన్స్‌పోర్ట్ రంగంపై ఈ కొరత ప్రభావం ఎక్కువగా పడుతోంది. ట్రక్కులు గంటల తరబడి బంకుల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొందరు డ్రైవర్లు దూర ప్రాంతాలకు వెళ్లి డీజిల్ తీసుకురావాల్సి వస్తోంది. మరోవైపు, డిమాండ్ పెరగడం కూడా కొరతకు కారణమని అధికారులు పేర్కొంటున్నారు.

**నో డీజిల్**

ఓ వైపు సోషల్ మీడియాలో వదంతులు, పలు చోట్ల నో స్టాక్ బోర్డులతో నగరంలో మరోసారి పానిక్ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం పెట్రోల్ తో పోలిస్తే డీజిల్ కొరత ఎక్కువగా ఉంది. చాలా చోట్ల కేవలం పెట్రోల్ మాత్రమే అందుబాటులో ఉందని డీజిల్ స్టాక్ లేదని నిర్వాహకులు చెబుతున్నారు. దీంతో స్టాక్ ఉన్న చోటకు వినియోగదారులు క్యూ కడుతున్నారు. వ్యవసాయ అవసరాలతో పాటు భారీ వాహనాలకు డీజిల్ ఉపయోగిస్తారు. రాబోయే రోజుల్లో పెట్రోల్, డీజిల్ దొరకదనే వదంతులతో వాహనదారులు తీవ్ర ఆందోళనక గురవుతున్నారు. దీంతో డబ్బాలు, డ్రమ్ముల్లో బంకుల నుంచి ఇంధనం తీసుకువెళ్తున్న వారి సంఖ్య పెరిగిపోయింది. ఏపీలో డీజిల్ కొరత కారణంగా అక్కడి ప్రజలు తెలంగాణ బార్డర్ జిల్లాల్లో వచ్చి ఇంధనం కొనుగోలు చేస్తుండటంతో ఆ ప్రాంతాల్లోనూ ఇంధన సమస్య మరింతగా కనిపిస్తోంది.

**క్రెడిట్ ఫెసిలిటీ ఇవ్వకపోవడంతోనే...**

హైదరాబాద్‌లో మళ్లీ పెట్రోల్, డీజిల్ కొరతపై పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేంద్రం చెప్పినా ఆయిల్ కంపెనీలు క్రెడిట్ ఫెసిలిటీ ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు అడ్వాన్స్ పేమెంట్ చేసినా పెట్రోల్, డీజిల్ అందడం లేదని పోర్టల్ లో ట్యాంకర్ కేటాయించినా బంక్ కి మాత్రం రావడం లేదన్నారు. స్టాక్ పెట్టుకూడదనే ఉద్దేశంతో సప్లై నిలిపేశారని చెప్పారు.

కంపెనీలకు నష్టాలు.. డెలివరీలు తగ్గింపు

కాగా, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు గణనీయంగా పెరుగుతున్నప్పటికీ దేశీయంగా ఇంధన ధరలు పెరగడం లేదు. దీంతో ప్రతి లీటర్ విక్రయంపై చమురు కంపెనీలు భారీగా నష్టాలు చవి చూస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

## బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే

**-నేనావత్ బాలు నాయక్.**



**దేవరకొండ ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
చందంపేట మండలంలోని మూర్పునంతల గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి (నాభిశీల ) విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ గ్రామ దేవతల ఆశీస్సులు మూర్పునంతల గ్రామ ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ నాయకులు, ముఖ్య నాయకలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామన ఎగిరింది గులాబీ జెండా



**ఇబ్రహింపట్నం, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇబ్రహింపట్నం మండలం కప్పపహాడ్‌లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుతల జలందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి గీత రాములుయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్ మాట్లాడుతూ, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యమయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనను ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు.కార్యక్రమంలో వార్డ్ సభ్యుడు జంగలి శంకర్, బీసీ సెల్ కార్యదర్శి ఉడుతల శంకరయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బూడిద మల్లరెడ్డి, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్లు నిట్టు వీరయ్య, బూడిద బోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**యాచారం, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యాచారం మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరావేసి, జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “తెలంగాణ రాష్ట్ర సాధనమే ధ్యేయంగా ఏర్పడిన బీఆర్ఎస్ ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించింది. పదేళ్ల పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి సాధించింది. తిరిగి అధికారంలోకి రావడం రాష్ట్ర ప్రగతికి అవసరం” అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలను గ్రామీణ ప్రజలకు తెలియజేయాలని, రైతులు--మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని సూచించారు.కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పునరావాస సమస్యలపై కలెక్టర్‌తో చర్చ

**అమ్రాబాద్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



వటవర్లపల్లి పునరావాస కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో కొత్తగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్‌ను కలిశారు. తమ గ్రామాల పునరావాస పనులు వేగవంతం చేయాలని, మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.కమిటీ సభ్యులు పునరావాస కేంద్రాల్లో సాంకేతిక సమస్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పనులు వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో కమిటీ అధ్యక్షుడు అప్పిన్ సాయి, ఉపాధ్యక్షుడు చారగొండ బాలకృష్ణ, సభ్యులు ఎండి మాక్సూద్, ఎండి కరీం, జైపాల్ నాయక్, చిర్రా రాములు, బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

## కేంద్రం నిధులిస్తున్నా రాష్ట్రంలో
# అమలు కాని విద్యా హక్కు

**-కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో విద్యాశాఖను కదిలిస్తాం.**
**-ఆర్టిఐ ఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు బాబురామ్ నాయక్.**



**దేవరకొండ ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేశంలోని ఇతర రాష్ట్రాలు విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు కల్పిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం మాత్రం మొండి వైఖరి అవలంబిస్తోందని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ జాతీయ అధ్యక్షులు కె. బాబురామ్ నాయక్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు కేంద్రం నుంచి అందుతున్న నిధులు, రాష్ట్రంలో వాటి వినియోగంపై పూర్తి స్థాయి లెక్కలు తేల్చాలని కోరుతూ విద్యాశాఖ కమిషనర్‌కు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ అధికారులకు మరియు ప్రభుత్వానికి ఈ క్రింది హెచ్చరికలు జారీ చేశారు జవాబుదారీతనం లేకపోతే ఊరుకోం కేంద్ర ప్రభుత్వం నుండి అమలు కోసం కోట్లాది రూపాయల నిధులు అందుతున్నా, రాష్ట్రంలో ఒక్క పేద విద్యార్థికి కూడా ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత సీటు దక్కడం లేదు. ఈ నిధులన్నీ ఎటు పోతున్నాయి? దీనిపై కేంద్ర విద్యాశాఖకు కూడా ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే ఢిల్లీ స్థాయిలోనూ పోరాడుతామని స్పష్టం చేశారు.అన్ని రాష్ట్రాల్లో అమలు. ఇక్కడ ఎందుకు లేదు?: దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు ఆర్ టి ఈసెక్షన్ 12(1)(సి)ని విజయవంతంగా అమలు చేస్తున్నాయి. తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదు? ఇక్కడ ఉన్న అభ్యంతరాలేమిటి? ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే కచ్చితంగా చర్యలు తీసుకునేలా న్యాయపరంగా ముందుకు వెళ్తాము. మరియు అధికారుల నిర్లక్ష్యంపై వేటు వేయాలి,ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీని అరికట్టడంలో విఫలమైన ఎంఈఓ , డిఈఓ లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ వసూళ్లపై ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారుల చిట్టా తీస్తామని హెచ్చరించారు. మరియు గడువులోగా సమాధానం ఇవ్వాలి: చట్టం నిర్దేశించిన 30 రోజుల్లోగా సమగ్ర సమాచారం అందజేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర మరియు కేంద్ర సమాచార కమిషన్లను ఆశ్రయించి అధికారులకు జరిమానా పడేలా చేస్తామని ఆయన అన్నారు అదేవిధంగా”తెలంగాణ విద్యార్థులకు దక్కాల్సిన రాజ్యాంగబద్ధమైన విద్యా హక్కును కాపాడటం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఉచిత సీట్ల భర్తీ ప్రక్రియను ప్రారంభించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ కార్యాలయాల ముట్టడి చేపడతాము” అని బాబురామ్ నాయక్ హెచ్చరించారు.


## అలుపెరగని పోరాటంతో
# రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ

- అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన జెండా గులాబీ జెండా
- ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ,తీదేడు గ్రామ సర్పంచ్.



**దేవరకొండ ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
అలుపెరగని పోరాటంతో రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై బిఆర్ఎస్ జెండాను ఆమె ఆవిష్కరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.గులాబీ జెండా...తెలంగాణ ప్రజలకు కొండంత అండ అని ఆమె అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్రు రామారావు ఉలుపాల శేఖర్ రెడ్డి,ఉలుపాల పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్,దాసరి తిరుపతయ్య,వీరమల్ల వెంకటయ్య,గంటాల ఆంజనేయులు,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి,మాదగోని కృష్ణ గౌడ్, రెడ్డి పద్మ పరమేష్,దాసరి కళమ్మ ముత్తయ్య, శివర్ల పర్వతాలు యాదవ్,బిఆర్ఎస్ నాయకులు రాశిక పాండయ్య,శివర్ల రాములు,మెరిక శంకరయ్య,శివర్ల ఆంజనేయులు,శివర్ల రమేష్,రాశిక శిరీష్,మద్రు జనార్ధన్ రావు,మెండె రాములు,రాశిక గణేష్,సందె శంకర్,సందె పవన్,సందె మహేష్,సందె వెంకట్,జాహంగీర్, మునగాల అశోక్,కలగోని కిరణ్, జక్కుల శాయిలు,మెరిక రాములు,సందె చంద్రయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ ఆవిర్భావమా?
## లేక బీఆర్ఎస్ వేడుకలా?



**రంగారెడ్డి, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలపై తెలంగాణ రాష్ట్ర సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. “తెలంగాణ ప్రాంత అస్తిత్వం కోసం ఏర్పడిన టీఆర్ఎస్ ఉద్యమకారులను పక్కన పెట్టి, ఉద్యమ ద్రోహులను అగ్రపీఠం పెట్టింది. 2022లో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి జాతీయ రాజకీయాల కోసం వేడుకలు జరుపుకుంది. మరి నేడు జరుపుకుంటున్నది టీఆర్ఎస్ ఆవిర్భావమా? లేక బీఆర్ఎస్ వేడుకలా?” అని ఆయన ప్రశ్నించారు.ఉద్యమ స్ఫూర్తిని విస్మరించిన బీఆర్ఎస్ నాయకత్వానికి తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పాండురంగారెడ్డి హెచ్చరించారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



**మర్రిగూడ, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మర్రిగూడ మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, “గులాబీ జెండా తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక. అలుపెరుగని పోరాటంతో రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి పథంలో నడిపిన పార్టీ బీఆర్ఎస్” అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగన్, రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ, సర్పంచులు, వార్డ్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర ఆకాంక్షలను
## నెరవేర్చిన పార్టీ బీఆర్ఎస్



**యాచారం, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, దశాబ్ద కాలంగా ప్రజలను ప్రగతిపథంలో నడిపిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాచారం మండల మాల్ గ్రామంలో జెండా ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లవెల్లి జంగయ్య, ప్రధాన కార్యదర్శి గులాం సోహెల్, సీనియర్ నాయకులు సుభాని, మాస బాల్ రాజు, దొంతగోని నవీన్, సిద్ధగోని శ్రీకాంత్, గిరి కృష్ణయ్య, పెద్దోళ్ల రమేష్, మందడి ప్రశాంత్, గొల్లపల్లి బాల్ రాజు, గొల్లపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**కంటోన్మెంట్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో తహసీల్దార్‌తో కలిసి సికింద్రాబాద్ మండల పరిధిలోని 25 కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఆడబిడ్డల వివాహ భారాన్ని తగ్గించి, కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ఉద్దేశ్యం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెక్కుల మంజూరు ప్రక్రియ వేగవంతమైంది. సంక్షేమ పథకాలు అర్హులకు నేరుగా చేరేలా కృషి చేస్తున్నాం” అని తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్, స్థానిక నాయకులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష బీఆర్ఎస్

**-బీఆర్ఎస్ పార్టీ పుట్టడం వల్లే ఇవాళ దశాబ్దాల తెలంగాణ కల సాకారమైంది.**
**-బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.**



**దేవరకొండ ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).** తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అభివర్ణించారు.సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలోని 16వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ జెండాను రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బీఆర్ఎస్ పార్టీ పుట్టడం వల్లే ఇవాళ దశాబ్దాల తెలంగాణ కల సాకారమైంది. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో, స్వయంపాలనలో ఎంతో సంతోషంగా ముందుకు సాగుతున్నారు అని ఆయన తెలిపారు.కేసీఆర్ లేకపోతే బీఆర్ఎస్ పార్టీ లేదు. అసలు బీఆర్ఎస్ పార్టీ అనేది లేకపోతే ఇవాళ ఈ తెలంగాణ రాష్ట్రమే లేదు అని ఆయన తెలిపారు ఇవాళ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నా, 33 జిల్లాలుగా పరిపాలన సాగుతుందన్నా, మన సిద్దిపేట జిల్లా ఏర్పడిందన్నా అదంతా కేసీఆర్ కృషే అని ఆయన గుర్తు చేశారు.బీఆర్ఎస్ పార్టీ ఇవాళ తెలంగాణ ప్రజల్లో ఒక గొప్ప ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది. నాటి ఉద్యమ చైతన్యాన్ని రగిల్చింది అని ఆయన అన్నారు.తెలంగాణ సాధన కోసం నాలుగు కోట్ల ప్రజలను ఒక్క తాటి మీదకు తెచ్చి, ఉద్యమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకుపోయిన మహానాయకుడు కేసీఆర్ అని ఆయన అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న ఈ శుభ సందర్భంగా ఉద్యమకారులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు, రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక సిల్వర్ జూబ్లీ శు భాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానాలు చేసుకున్న ఉద్యమకారులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అమరవీరుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించింది 25 ఏండ్లు పూర్తి అయ్యాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గా ప్రమాణం చేసి పదవీ బాధ్యతలను చేపట్టిన ఉద్యమనాయకుడు, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రజారంజాక పాలన అందించారని అన్నారు.అనేక ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేశారని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రేవంత్ సర్కార్ పాలనతో ప్రజలు విసుగు చెందారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ పాలన కోసమే ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో గెలుపొంది బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన చెప్పారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, నీల రవికుమార్,స్థానిక కౌన్సిలర్ కేతావత్ రుప్లా నాయక్, వేముల రాజు, పొట్ట మధు, ముత్యాల రవి,గాజుల రాజేష్, జనీబాబ, ఇలియాస్ పటేల్,మకాం చంద్రమౌళి,బురాన్, జమీర్ బాబా, మడెం రాములు, శ్రీధర్, కేతావత్ నాగు,నాగార్జున, గుండాల వెంకట్, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.


# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మంచాల మండలంలోని లోయపల్లి, బోడకొండ, కొర్రవాని తండా గ్రామాల్లో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ, “రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధరలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పంటను విక్రయించాలి. రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు అవుతున్నాయి” అని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య, ఎడమ నరేందర్ రెడ్డి, కొర్ర శ్రీనివాస్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు, సహకార సంఘం డైరెక్టర్ వేణుగోపాల్ రావు, సర్పంచులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ : మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**రంగారెడ్డి, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “2001 ఏప్రిల్ 27న కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ ఉద్యమ పార్టీగా ప్రారంభమై, తెలంగాణ సాధనతో ప్రజా పార్టీగా రూపాంతరం చెందింది. అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన ఈ పార్టీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపింది. ఉద్యమకారుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి” అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, సత్తు వెంకటరమణారెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, మండల--మున్సిపల్ అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గులాబీ జెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నాయకులు



**తలకొండపల్లి, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, “గులాబీ జెండా తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక. అలుపెరగని పోరాటంతో రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి పథంలో నడిపిన పార్టీ బీఆర్ఎస్” అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్, గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి నరసింహ ముదిరాజ్, మాజీ సర్పంచ్ జ్యోతయ, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలు ఉండొద్దు

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్‌నగర్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వేసవిలో విద్యుత్ వినియోగం పెరిగే నేపథ్యంలో ప్రజలకు అంతరాయం లేకుండా సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశించారు.కొందుర్గు మండలంలోని శ్రీరంగాపూర్ సబ్‌స్టేషన్లో కొత్తగా మంజూరైన 50 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఇన్స్టాలేషన్ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. “ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందాలి, ఫిర్యాదులు రాకూడదు” అని ఆయన స్పష్టం చేశారు.విద్యుత్ శాఖ అధికారులు వేసవిలో డిమాండ్ పెరిగిన లైన్లలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని, లో వోల్టేజీ సమస్యలు అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ శ్యాంసుందర్ రెడ్డి, స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో పెట్రోల్ స్టాక్ లేక ఇబ్బందులు



**షాద్‌నగర్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో స్టాక్ లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని బంకుల వద్ద తాత్కాలికంగా తాళ్లు వేసి విక్రయాన్ని నిలిపివేశారు.షాద్‌నగర్‌తో పాటు కొత్తూరు, నందిగామ, కేశంపేట, కొందుర్గు ప్రాంతాల్లో కూడా పెట్రోల్ అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.బంక్ నిర్వాహకులు మాట్లాడుతూ, “పైనుంచి స్టాక్ రాలేదు. స్టాక్ వచ్చిన వెంటనే సరఫరా చేస్తాం” అని తెలిపారు.

# బీఆర్ఎస్ వెంటే ప్రజలు



**ఆమనగల్లు, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** బీఆర్ఎస్ పార్టీ వెంటే ప్రజలు ఉన్నారని ఆపార్టీ మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్ రావు, సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవన్నీ పురస్కరించుకొని గులాబీ జెండాను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్జున్ రావు, సయ్యద్ ఖలీల్ మాట్లాడుతూ.. రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది అమరులయ్యారని వారి ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారధి కేసీఆర్ బీఆర్ఎస్ ను స్థాపించారని తెలిపారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో లక్ష్యం నెరవేరిందని, రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ఎనుమల్ల రమేష్, దుడ్డు ఆంజనేయులు, నాగిళ్ళ జగన్, కాలే యశోదమ్మ, పుల్లారెడ్డి అనూష శ్రీశైలం, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, వస్పుల సాయిలు, ఎంగలి రఘు, కోట శ్రీను, అనంతుల సైదులు గౌడ్, మంచుకొండ జగదీష్, మాజీ కమటం వెంకటయ్య, యూత్ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, నాయకులు, తోట కృష్ణ, పంతు నాయక్, చంద్రు నాయక్, సాలయ్య,రాముల మహేష్, జంతుక కిరణ్, కాలే విక్రమ్, వితాయిపల్లి రమేష్, గుజ్జరి గోపి, అబ్బు, శ్రీను నాయక్, శంకర్ నాయక్, గాన్య నాయక్, అల్లాజీ, రేపని శివ తదితరులు పాల్గొన్నారు.

# 90 లక్షల ఓట్లను తొలగించినందుకు బెంగాల్ ప్రజలు ప్రతీకారం తీర్చుకుంటారు


**కోల్‌కతా ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ క్రేజీవాల్ మద్దతుగా నిలిచారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా తమ ఓట్లను తొలగించిన 90 లక్షల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో బిజెపిపై ప్రతీకారం తీర్చుకుంటారు అని ఆయన అన్నారు. సోమవారం ఆయన కలకత్తాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో మాట్లాడుతూ.. ‘ఈ ఎన్నికల సందర్భంగా మమతా బెనర్జీకి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. బిజెపి నియంతృత్వానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ప్రజలు పోరాడుతున్న తీరుకు నేను అభినందనలు తెలియజేస్తున్నాను. గత రెండు రోజులుగా రాష్ట్రంలో నేను చూసిన వాతావరణాన్ని బట్టి, రాష్ట్రంలో 90 లక్షల ఓట్ల కోతకు బెంగాల్ ప్రజలు ప్రతీకారం తీర్చుకుంటారని అనిపిస్తోంది’ అని అన్నారు.

# కో- ఆప్షన్ సభ్యుల ఎన్నిక

**ఆమనగల్లు, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక సోమవారం నిర్వహించారు. నలుగురు సభ్యులకు గాను ఒకరు కాంగ్రెస్, ముగ్గురు బీజేపీ పార్టీ అభ్యర్థులు ఎన్నికయ్యారు. కమిషనర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో కో-ఆప్షన్ సభ్యులుగా జనరల్ స్థానం (మహిళ) నుంచి కండె సీతారాములమ్మ, జనరల్ నుంచి చుక్క అల్లాజీ గౌడ్, మైనారిటీ (మహిళ) నుంచి హలీమా బేగం, మైనారిటీ (సాధారణ) అబ్దుల్ ఖాదర్ లను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, వైస్ చైర్ పర్సన్ తల్లోజు గీత ఆచారి ఆధ్వర్యంలో పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కో ఆప్షన్ గా ఎన్నికైన సభ్యులు ఆమనగల్లు మున్సిపాలిటీకి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు మొక్తల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, అనిత శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్, సునీత ప్రశాంత్, ధోలీ మాల్య మరియు నాయకులు ఎంగలి ప్రసాద్, కండె సుమన్, ఎండి ఫరీద్, అబ్దుల్ ఖలీం, రహీం, దేవరశెట్టి మహేష్, ఫెరోజ్, అబేద్ తదితరులు పాల్గొన్నారు.



## కో ఆప్షన్ సభ్యులు వీరే...



కండె సీతారాములమ్మ
జనరల్ మహిళ



చుక్క అల్లాజీ గౌడ్
జనరల్ క్యాటగిరి



హలీమా బేగం
మైనారిటీ మహిళ



మైనారిటీ జనరల్
అబ్దుల్ ఖాదర్

# కో ఆప్షన్ ఎన్నికల్లో బీజేపీ - కాంగ్రెస్ కుమ్మక్కు

ఎన్నికలను తీవ్రంగా ఖండించిన కౌన్సిలర్ రమేష్



**ఆమనగల్లు, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ కో ఆప్షన్ ఎన్నికల్లో బీజేపీ - కాంగ్రెస్ పార్టీలు మరోసారి అనైతికంగా జత కట్టాయని కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్ ఆరోపించారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి కౌన్సిలర్ల సంఖ్య బలం ఉన్నప్పటి కూడా రెండు జాతీయ పార్టీల సమన్వయంతో కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. ఇది ముమ్మాటికి కూడా హేయమైన చర్య అని అన్నారు. బీజేపీ - కాంగ్రెస్ పార్టీలు అవలంబిస్తున్న దోరణను మున్సిపాలిటీ ప్రజలు గమనిస్తున్నారని వారికి మున్ముందు రాజకీయ భవిష్యత్తు ఉండదని తెలిపారు. సమావేశంలో సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, అనంతుల సైదులు గౌడ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, శివ పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో పదేళ్ల పాలన

- కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్



**ఆమనగల్లు, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ఎన్నో సమస్యలను పరిష్కరించి ప్రజల గుండెల్లో నిలిచిందని కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్ పేర్కొన్నారు. రజతోత్సవాలను పురస్కరించుకొని సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లిలో మాజీ కౌన్సిలర్ కమటం రాధామ్మ వెంకటయ్య లతో కలిసి గులాబీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది అమరులయ్యారని వారి ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారధి కేసీఆర్ బీఆర్ఎస్ ను స్థాపించారని తెలిపారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో లక్ష్యం నెరవేరిందని, రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో సంకటోని పల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి



**ఆమనగల్లు, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన కో ఆప్షన్ సభ్యులు పాలకవర్గంతో కలిసి బాధ్యతాయుతంగా పనిచేసి, సమస్యలు పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ఆకాంక్షించారు. సోమవారం పట్టణ కేంద్రంలో కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన కండె సీతారాములమ్మ, చుక్క అల్లాజీ గౌడ్, హలీమా బేగం లను ఆచారి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పాలకవర్గం, కో ఆప్షన్ సభ్యుల సమన్వయంతో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. ప్రజలు ఎంతో నమ్మకంతో మీకు అధికారం అప్పగించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తల్లోజు గీత ఆచారి, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, కౌన్సిలర్లు మొక్తల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, నిరంజన్, సునీత ప్రశాంత్, ధోలి మరియు నాయకులు మాజీ చైర్మన్, రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపల్ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్ కేకే , పాషా, కండె భాస్కర్, మేడిశెట్టి శ్రీధర్, చెన్నకేశవులు, కృష్ణ నాయక్, పాతకోట శ్రీశైలం, గిరి, రవి రాథోడ్, యాదయ్య, కండె సుమన్, సందీప్, వడ్డే రాజు తదితరులు ఉన్నారు.

# బంకుల్లో బారులు

**ఆమనగల్లు, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** బంకుల్లో డీజిల్ తో పాటు పెట్రోలు కూడా లభించడం లేదని పుకార్ల నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామునుంచే వాహన దారులు బారులు దీరారు. రైతులు గ్రామ సమీపంలోని బంకుల వద్ద డబ్బాలతో ఉండగా.. మరోవైపు లారీ డ్రైవర్లు డీజిల్ కోసం జాతీయ రహదారులపై బారులు దీరారు. గతంలో మాదిరిగా కాకుండా.. బంకు నిర్వాహకులు ముందుగానే ట్యాంకర్లకు డబ్బులు చెల్లించాల్సి ఉండగా.. చెల్లించకపోవడంతో ట్యాంకర్లు రాక బంకుల వద్ద నో స్టాక్ బోర్డు లు పెట్టాల్సి వచ్చింది. ఇది తెలియని ప్రజలు బంకుల వద్ద క్యూలో నిలబడి బండ్లలో ఫుల్ ట్యాంక్ చేయించగా.. మరికొందరు డబ్బాల్లో నింపుకుని ఇళ్లకు తీసుకెళ్తున్నారు.



## సభ్యత్వ నమోదు ద్వారానే కొత్త కమిటీ

- అంబేద్కర్ యువజన సంఘం



**ఆమనగల్లు, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మండలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి తీర్మానం లేకుండా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఏర్పాటు చేశామని ప్రచారం చేయడాన్ని సంఘ నాయకులు ఖండించారు. సభ్యత్వ నమోదు చేసి అందరి సమక్షంలోనే నూతన కమిటీ ఏర్పాటు చేస్తామని కాలే మలయ్య, వస్పుల సాయిలు సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. తప్పుడు ప్రచారాలు చేయవద్దని పత్రికలకు విజ్ఞప్తి చేశారు. అసంఘటిత చర్యలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ మెంబర జంతుక శంకర్ ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి మల్లేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేష్ యువజన సంఘ నాయకులు నరేందర్, రేవల్లి రాజు, దర్శన్, కృష్ణ, మీసాల శంకర్, శివ, శ్రీను, జగన్, మధన్, మహేష్, కృష్ణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో అనాథ పిల్లల విజ్ఞప్తి



**ఆమనగల్లు, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మండలం సీతారాంనగర్ తండా గ్రామపంచాయితీ పరిధిలోని పులిగోనిపల్లి తండాకు చెందిన బాణావత్ చావలి తన ముగ్గురు మనవరాళ్లు పవిత్ర, పావని, ప్రణిత లు తల్లిదండ్రులను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అదేవిధంగా వారి విద్య కోసం గురుకులం/కెజిబివి లో ప్రవేశం కల్పించాలని కోరుతూ.. పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఎంపీడీఓ కుసుమ మాధురి ని కోరారు. ఈ మేరకు స్పందించిన ఆమె విజ్ఞప్తిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక అనుమతులు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మహిళను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్



**ఆమనగల్లు, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మహిళకు రుణం ఇప్పిస్తానని నమ్మించి బంగారం దోచుకున్న వ్యక్తి అరెస్ట్ అయిన సంఘటన సోమవారం ఆమనగల్లు మండలం పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం ఉల్పారకు చెందిన రాజేందర్ గౌడ్ మహిళకు రుణం ఇప్పిస్తానని నమ్మించి మండల పరిధిలోని చింతలపల్లి శివారులో తీసుకెళ్లి రూ. 31 వేల విలువైన బంగారు ఆభరణాలు దోచుకున్నాడు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని ఆమనగల్లు బస్టాండ్లో అరెస్టు చేశారు. అతని వద్ద బైక్ మొబైల్ స్వాధీనం చేసుకొని కోర్టు ఆదేశాలతో రిమాండ్ కు తరలించారు. ఇతని పలు పోలీస్ స్టేషన్లలో పదికి పైగా కేసులు ఉన్నట్లు తెలిసింది.

## బోడుప్పల్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**బోడుప్పల్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గ్రేటర్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, "కేసీఆర్ ఉద్యమం చేయకపోతే తెలంగాణ వచ్చేది కాదు. ఢిల్లీ మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌దే. రానున్న రెండున్నర సంవత్సరాల్లో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

## డిండి మండల కేంద్రంలో బిఆర్ఎస్

ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దేవరకొండ ఏప్రిల్ 27. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** నల్లగొండ జిల్లా డిండి మండలం కేంద్రంలో బి ఆర్ ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరమోని శ్రీనివాస్, గుర్రం సురేష్,జయ,తిరుపతయ్య,ఈశ్వరయ్య,వెంకటెశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**నల్లగొండ ,ఏప్రిల్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్గొండ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అస్తిత్వానికి, రాష్ట్ర సమగ్ర ప్రగతికి బీఆర్ఎస్ వెన్నెముక వంటిదని కొనియాడారు పేద ప్రజలకు అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలను అందించినటువంటి పార్టీ అని ప్రజల శ్రేయస్సుని ధ్యేయంగా పని చేసి ది తెలిపారు.

## ఎరువుల డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన




**నల్లగొండ ,ఏప్రిల్ 27 నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లా ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సంపూర్ణ బంద్ నిర్వహించారు. నల్గొండ క్లాక్ టవర్ వద్ద డీలర్లు నిరసన చేపట్టారు. ఎరువుల రవాణా ఛార్జీలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని, అదనపు ఉత్పత్తులను బలవంతంగా అంటగట్టే 'లింకు' విధానాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. డీలర్ల సమ్మెతో జిల్లావ్యాప్తంగా ఎరువుల విక్రయాలు నిలిచిపోయాయి.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**కనగల్ ,ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కనగల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు శ్అయితగోని యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరీం.పాషా,మరియు యడవల్లి సింగిల్విండో చైర్మన్ దోటి.శ్రీనివాస్ అలాగే మాజీ ఎంపీటీసీ పాలకూరి.సైదులు,ఎర్రబెల్లి.నర్సిరెడ్డి మాజీ ఎంపీటీసీ బోయపల్లి.జానయ్య, పరసనబోయిన.భార్గవ్ మాజీ ఎంపిటిసిలు సుంకి రెడ్డి.వెంకట్ రెడ్డి, ఎర్రమాద.వెంకటరెడ్డి మామిడాల. శివ,నల్లబోతు.యాదగిరి,చెనగోని.నాగరాజు,మాజీ సర్పంచులు పగిళ్ల.యాదయ్య, బండమీది.రాము,కొంపెల్లి.వెంకన్న, చక్రి,పగడాల. వెంకన్న, కందుల.ప్రవీణ్,మండలపార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రాగి జావా పంపిణీ



**ఎలిగేడు, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు, హాస్పిటల్ సిబ్బందికి రాగి జావా పంపిణీ జరిగింది.లాలపల్లె గ్రామానికి చెందిన అమరగుండ గంగయ్య--మల్లమ్మ దంపతులు ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ నిస్సి క్రిస్టినా మాట్లాడుతూ, "రాగి జావలో ఐరన్, కాల్షియం, ఫైబర్ అధికంగా ఉండటం వలన రక్తహీనత, ఎముకల సమస్యలు, మలబద్ధకం తగ్గుతాయి. ఇలాంటి పోషకాహారాన్ని అందించడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది" అని సూచించారు.సేవా కార్యక్రమం చేపట్టిన గంగయ్య--మల్లమ్మ దంపతులను ఆమె అభినందించారు.



చెరుకూరు లో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



కుప్పగండ్ల లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మర్రిగుంత తండా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వెల్దండలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

# అక్రమ దత్తత చట్టరీత్యా నేరం
# అక్రమ దత్తత తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.**



**నల్లగొండ ,ఏప్రిల్ 27( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 27 నుండి మే 2 వరకు బాలల భద్రత ఒ రక్షణ మరియు మత్తు పదార్థాలకు "నోచెప్పండి" అనే అంశంపై వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. సోమవారం మహిళా, శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవలసి వస్తే తప్పనిసరిగా చట్టబద్ధంగా మాత్రమే దత్తత తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
దత్తత తీసుకోవాలనుకునే వారు మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించి చట్టపరమైన విధానాలను అనుసరించాలని తెలిపారు. మరింత సమాచారం కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం (బాలరక్ష భవన్, ఆర్టీసీ బస్టాండ్ వెనుక వీధి, నల్లగొండ)ను సంప్రదించాలని కోరారు. జిల్లాలో దత్తతపై అవగాహన పెంచేందుకు కలెక్టరేట్‌తో పాటు, బస్టాండ్, రైల్వే స్టేషన్లలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే మిర్యాలగూడ, దేవరకొండ, హాలియా, నకిరేకల్, చిట్యాల, నాగార్జునసాగర్, చండూరు వంటి పట్టణాల్లో జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. గ్రామస్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలో దత్తతపై ప్రజలకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె. గణేష్, జిల్లా కో-ఆర్డినేటర్ (చైల్డ్ లైన్) బి. మహేశ్, చారుమతి చైల్డ్ కేర్ సంస్థ నిర్వాహకులు నాగసేనారెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది, బాలసదనం మరియు శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకోవాలి

**- ఎంపీడీవో కృష్ణయ్య**



**వెల్దండ, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ ఎంపీడీవో కృష్ణయ్య సోమవారం మండల కేంద్రంలో పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కుటుంబాన్ని పోషించే వ్యక్తి అకస్మాత్తుగా మరణిస్తే, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ వర్తిస్తుంది. 2023 ఏప్రిల్ 1 తర్వాత మరణించిన వారి కుటుంబ సభ్యులు అర్హులైతే, మీ సేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. రెండు జిరాక్స్ కాపీలు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలి" అని తెలిపారు.అర్హత కలిగిన వారు 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండి, కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణిస్తే రూ.20,000 ఆర్థిక సహాయం అందుతుందని ఆయన వివరించారు.

## మోసాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్

**షాద్‌నగర్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బస్ స్టాండ్‌లో ఉద్యోగం పేరుతో అమాయకులను మోసం చేసి బంగారు ఆభరణాలు దోచుకునే నిందితుడిని షాద్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఏప్రిల్ 18న బూర్గుల గ్రామానికి చెందిన లింగారం నరేశ్‌ను లాడ్జ్‌కు తీసుకెళ్లి 33.5 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరించిన నిందితుడు కె. బిక్షపతి (49)ను పోలీసులు పట్టుకున్నారు.దర్యాప్తులో అతడు బస్ స్టాండ్‌లలో ప్రజలను టార్గెట్ చేసి మోసం చేస్తున్నట్టు ఒప్పుకున్నాడు. పోలీసులు బంగారు గొలుసు, నాలుగు ఉంగరాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసు ఛేదనలో డీసీపీ సి.హెచ్. శిరీష, ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ సీతారాం, దర్యాప్తు అధికారి శివరెడ్డి, క్రైమ్ టీమ్ కీలక పాత్ర పోషించారు. ప్రజలు అపరిచితుల మాటలు నమ్మి ఎక్కడికైనా వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## బొడ్రాయి విగ్రహప్రతిష్ట లో పాల్గొన్న జాలె నరసింహారెడ్డి




**దేవరకొండ ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
చందంపేట మండలంలోని మూర్పునుంతల గ్రామంలో గ్రామ ప్రజలు నిర్వహించిన బొడ్రాయి (నాభిశీల) విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని గ్రామ దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మెన్. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆ గ్రామ దేవతల ఆశీస్సులు దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఉండి సకాలంలో వర్షాలు కురిసి ఆయురారోగ్యాలతో సుఖాసంతోషాలతో పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, ఇప్ప తిరుపతి రెడ్డి, హరీష్ రెడ్డి, శ్రీను, జెల్ల రోహిత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిర్యానీ, పుచ్చకాయ తిని.. ఒకే కుటుంబంలో నలుగురు మృతి!

**ముంబై, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
రాత్రి భోజనంలో బిర్యానీ, పుచ్చకాయ తిన్న తర్వాత ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయారు. ముంబై పైధోనియా ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఘటన మహారాష్ట్రలో సంచలనం రేపింది. ఈ ఘటనలో 40 ఏండ్ల వ్యక్తి, ఆయన భార్య (35), వారి ఇద్దరు పిల్లలు మృతి చెందటం అందర్నీ షాక్‌కు గురిచేసింది. ఫుడ్ పాయిజనింగ్‌తోనే వారు చనిపోయినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, ఏప్రిల్ 25న రాత్రి ఏర్పాటుచేసిన విందులో 9 మందితో కూడిన ఒక కుటుంబం, మరికొంత మంది దగ్గరి బంధువులు పాల్గొని భోజనం చేశారు. ఇంటికి వస్తూ నలుగురు వ్యక్తులు రాత్రి 1 గంటకు పుచ్చకాయ తిన్నారు. తెల్లవారుజామున వీరందరికీ వాంతులు, విరేచనాలు కావడంతో జేజే దవాఖానలో చేరారు.

# రోడ్డు సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి





**పాలకుర్తి, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి మండలం కుక్కలగూడూరు గ్రామం నుండి ధర్మారం ఎక్స్‌రోడ్ వరకు ఉన్న డబుల్ రోడ్డుపై గుంతలను పూడ్చాలని బసంతనగర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ప్రస్తుతం ఐకేపీ కేంద్రాల నుండి లారీలలో వడ్ల బస్తాలను తరలిస్తున్న సమయంలో రోడ్డు మొత్తం గుంతలతో నిండిపోవడంతో బస్తాలు జారి రోడ్డుపై పడుతున్నాయని, లారీలు దెబ్బతింటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో లారీ యజమానులు ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్నారని, ఇతర వాహనాలు కూడా ప్రమాదాలకు గురవుతున్నాయని పేర్కొన్నారు. కుర్మపల్లి మూల మలుపు వద్ద రోడ్డు మరీ అధ్వాన్నంగా ఉందని, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సంఘం అధ్యక్షుడు మేకల సదానందం, ఉపాధ్యక్షుడు పెసరి మల్లేష్ లేఖలో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

# ఎల్ఎండీ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



**కరీంనగర్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
స్థానిక ఎల్ఎండీ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న కారు ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా దెబ్బతింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## సిసి రోడ్డు నిర్మాణానికై భూమి పూజ



**కరీంనగర్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నగరంలోని 23వ డివిజన్ సీతారాంపూర్‌లో 49.99 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు మేయర్ కొలగని శ్రీనివాస్ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి రాజకుమార్, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. రోడ్డు పనులు పూర్తయిన తర్వాత ప్రాంతీయ ప్రజలకు సౌకర్యం కలుగుతుందని అధికారులు తెలిపారు.

## మార్కెట్ పరిశుభ్రతలో అందరూ భాగస్వాములు కావాలి

**చిలుక మధుసూదన్ రెడ్డి**



**కొత్తపేట, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్లో సోమవారం “ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక” నినాదంతో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం జరిగింది.మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, “రైతులు, వ్యాపారులు, వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్ పరిశుభ్రంగా ఉండేలా అందరూ భాగస్వాములు కావాలి” అని సూచించారు.ఈ సందర్భంగా తడి--పొడి చెత్త సేకరణ, ఎత్తివేత కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాస్కర చారి, సభ్యులు మచ్చేందర్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, గణేష్ నాయక్, నర్సింహ, మార్కెట్ కార్యదర్శి వహీద్, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కాలేజీలో భారీ దొంగతనం

-- నిందితుడు అరెస్ట్




**కరీంనగర్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ టూ టౌన్ పోలీసులు వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు బొద్దుల యుగేందర్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి రూ. 5 లక్షల నగదు, 10 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.ఇన్స్పెక్టర్ కె. సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, దుర్షెడ్ గ్రామానికి చెందిన యుగేందర్ (32) గతంలో పలు దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉండి, పీడీ యాక్ట్ కింద జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుండి విడుదలైన తర్వాత కూడా తన ప్రవర్తన మార్చుకోకుండా, ఈ నెల 26వ తేదీ తెల్లవారుజామున మంకమ్మతోటలోని శ్రీ చైతన్య కాలేజీ ఆఫీసు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి రూ. 5 లక్షల నగదు, బంగారు చైన్ను దొంగిలించాడు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దుర్షెడ్‌లోని అతని నివాసం వద్ద అదుపులోకి తీసుకుని, కట్టెల కుప్పలో దాచిన సొత్తును పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. విచారణలో యుగేందర్ గతంలో చింతకుంట ఆంజనేయస్వామి గుడిలో హుండీ దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించాడు.నేర ప్రవృత్తి గల వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంటుందని, దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. సమయానికి నిందితుడిని పట్టుకుని సొత్తును రికవరీ చేసిన పోలీసు బృందాన్ని కరీంనగర్ సీపీ గౌష్ ఆలం అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

-- కలెక్టర్ కె. హైమావతి



**సిద్ధిపేట, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల వినతులను కలెక్టర్ అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని, అందువల్ల అధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు.జిల్లాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 98 దరఖాస్తులు స్వీకరించబడ్డాయని కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని వినతి



**కరీంనగర్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ప్రభుత్వం 8 వేల కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కరీంనగర్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యా వ్యవస్థలో ఎలాంటి సమీక్షలు జరగడం లేదని, విద్యార్థులు ఈ ప్రభుత్వాన్ని శాపంగా భావిస్తున్నారని విమర్శించారు.ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాబోయే రోజుల్లో సీఎం ఇల్లు ముట్టడి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ధ్యావ మధుసూదన్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జ్ చుక్క శ్రీనివాస్, నగర అధ్యక్షుడు బొంకురి మోహన్, ఎస్ఆర్ఆర్ కళాశాల అధ్యక్షుడు నాయిని అన్వేష్, సీనియర్ నాయకులు అరె రవి గౌడ్, గంగాధర చందు, వడ్లకొండ పరుశరాములు, శ్రీకాంత్, విక్రమ్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు తక్షణమే పరిష్కరించాలి

-- కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజావాణి దరఖాస్తులను వారానికి మించి పెండింగ్‌లో ఉంచొద్దని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 226 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందువల్ల వచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని సూచించారు.ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే క్లియర్ చేయాలని, సంబంధిత శాఖలకు బదిలీ కావడంలో ఆలస్యమైనా ఆన్లైన్‌లో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. దరఖాస్తుపై తీసుకున్న చర్య గురించి అర్జీదారునికి తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన భారత జనగణన 2027 హౌస్ లిస్టింగ్ శిక్షణ





**పాలకుర్తి, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి మండలంలో భారత జనగణన 2027 మొదటి దశ హౌస్ లిస్టింగ్ శిక్షణ కార్యక్రమం సోమవారం బసంతనగర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రారంభమైంది.మండల తహసీల్దార్ జే. సునీత మాట్లాడుతూ, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఉపాధ్యాయులలో నుండి 66 మంది ఎన్యూమరేటర్లు, 10 మంది సూపర్‌వైజర్లు ఎంపిక చేయబడ్డారని, వీరికి దశలవారీగా శిక్షణ అందజేస్తున్నామని చెప్పారు. అధికారులు మాట్లాడుతూ, భారత జనగణన దేశ ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా నిర్ణయాలకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా, సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ దశలో సేకరించే సమాచారం భవిష్యత్తు జనగణనకు పునాది కాబట్టి ఎలాంటి పొరపాట్లు లేకుండా విధులు నిర్వర్తించాలని ఎన్యూమరేటర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ, ఎంపీఓ సుదర్శన్, ఎంపిఎస్ఓ రమీజ్ అహ్మద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎన్. సంతోష్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ గౌస్ పాషా, ఫీల్డ్ ట్రైనర్లు రాజేందర్, ఆర్. శంకరయ్యతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కాళోజీ నగర్ సమస్య పరిష్కారం



**కరీంనగర్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాళోజీ నగర్ ప్రజలందరికీ సంబంధించిన మెయిన్ రోడ్డు డివైడర్ సమస్యను రమణారెడ్డి, దావ శ్రీనివాస్ రెడ్డి, సమ్మిరెడ్డి, కంకణాల అశోక్ 19వ డివిజన్ కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన 19వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి--కృష్ణ గౌడ్ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కాళోజీ నగర్ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల భద్రత కోసం తీసుకున్న ఈ చర్య స్థానికులకు ఉపశమనం కలిగించింది.

# స్వీయ గణనలో అందరూ బాధ్యతగా పాల్గొనాలి


-- జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**కరీంనగర్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జనగణనలో భాగంగా చేపట్టిన స్వీయ గణనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్ పిలుపునిచ్చారు.సోమవారం కరీంనగర్ కోర్టు కాంప్లెక్స్‌లో ఆయన స్వయంగా ఆన్లైన్ ద్వారా కుటుంబ వివరాలను నమోదు చేసి స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనాభా గణన దేశానికి కీలకమైన జాతీయ కార్యక్రమమని, ఇది సామాజిక--ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారం అందించి సమర్థవంతమైన ప్రణాళిక అమలుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలోని ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములై స్వీయ గణన చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీనివాస్, జిల్లా సెన్సస్ ఇన్‌చార్జి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ కళాశాలలో గేట్ ఉచిత తర్ఫీదు ప్రారంభం



**హుస్నాబాద్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

హుస్నాబాద్ మండల కేంద్ర శివారులోని కిషన్ నగర్‌లో శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలలో గేట్ (గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఐఈఎస్ అభ్యర్థి చింతల రమేష్ విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ, మే 1 నుండి గేట్ పరీక్షకు ఉచిత తర్ఫీదు తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. గేట్ సిద్ధతకు అవసరమైన సబ్జెక్ట్ ప్రణాళిక, సమయ నిర్వహణ, పరీక్ష వ్యూహాలు వంటి అంశాలపై వివరించారు. అలాగే ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు, పరిశోధన రంగాలపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం చింతల రమేష్‌ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సతీష్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డా. తిరుపతి రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో రైతు మృతి

- కుటుంబానికి సాయం చేయాలని బీఆర్ఎస్ డిమాండ్



**హుస్నాబాద్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హుస్నాబాద్ పట్టణం ఆరెపల్లికి చెందిన రైతు నమిలికొండ ఓదయ్య వడదెబ్బతో మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తికి వినతిపత్రం సమర్పించారు. రైతు ఓదయ్య తన పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు వ్యవసాయ మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లి, అక్కడ దాదాపు వారం రోజుల పాటు వేచి ఉండాల్సి వచ్చింది. ఈ సమయంలో తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ తగలడంతో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.రైతు మరణంతో కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. అలాగే ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయడంతో పాటు, కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, వైద్య సదుపాయాలు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ వినతిపత్రం సమర్పణలో బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జునరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. అన్వర్ పాషా, సీనియర్ నాయకులు వంగా వెంకట్రాంరెడ్డి, అలుమల్ల ప్రభాకర్ రెడ్డి, యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, బోడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- యాదగిరి సునీల్ రావు




**కరీంనగర్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతి ఆడిటోరియంలో మహిళా సంఘాలకు ఎంఎస్ఎమ్ఈ ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని, ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారతే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎమ్ఈ పథకం ద్వారా అనేక రాయితీలు కల్పిస్తోందని వివరించారు.ఎంఎస్ఎమ్ఈ పథకం కింద రూ. 10 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం ఉందని, ఇందులో కేంద్ర ప్రభుత్వం 35% వరకు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందడానికి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, మహిళలందరూ ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.మహిళలు కేవలం ఉద్యోగాల కోసం వెతకకుండా, పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆకాంక్ష అని, అందుకే మహిళా పారిశ్రామికవేత్తలకు పెద్దపీట వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే వందలాది మహిళలు వ్యాపార రంగంలో ఉన్నారని, కేంద్రం కల్పించిన ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. మహిళ ఆర్థికంగా స్థిరపడితే కుటుంబం మొత్తం బాగుంటుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండారి వేణు, సాధవేని సుజాత--శ్రీనివాస్, మెప్మా పిడి సరూప రాణి, బిఎంసీ శ్రీవాణి, టీఎంసీ మానస, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, మున్సిపల్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఎల్‌ఏల నియామకాలపై గాంధీభవన్‌లో పీసీసీ సమీక్ష



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో 'సంఘటన్ సృజయాన్ అభియాన్' కమిటీల నిర్మాణాలపై సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో నిర్ణీత గడువులోగా బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏ) నియామకాలు, గ్రామ, మండల, జిల్లా కమిటీలు, డివిజన్ అధ్యక్షులు, బూత్ లెవెల్ కమిటీల తాజా పరిస్థితిపై సమీక్షించారు. కమిటీల నియామకాలకు సంబంధించిన విధివిధానాలపై విస్తృతంగా చర్చించారు.సమావేశం అనంతరం పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా వన్-టు-వన్ సమావేశాలు నిర్వహించి నాయకుల అభిప్రాయాలను సేకరించారు. పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్ష అనంతరం వెంటనే బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాలు పూర్తి చేయాలని, జిల్లా స్థాయిలో పీఏసీ కమిటీలను నియమించి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు.పార్టీ నిర్మాణం, కార్యాచరణ, నియమ నిబంధనలపై పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావాత్ నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే పూనం శ్రీశైలం గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు రహమత్ హుస్సేన్, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉప్పునుంతల, గర్రెపల్లి, పాలకుర్తి, ఏప్రిల్ 27 ( నీలగిరి ఎక్స్ప్రెస్)**

తెలంగాణ ఉద్యమానికి పునాది అయిన గులాబీ జెండా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉప్పునుంతల, గర్రెపల్లి, పాలకుర్తి ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి.ఉప్పునుంతల మండల కేంద్రంలోని పోచమ్మ చౌరస్తా వద్ద పార్టీ అధ్యక్షుడు మేడమోని శ్రీను, మాజీ చైర్మన్ కట్ట గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధనలో గులాబీ జెండా పోరాటాల పునాది, త్యాగాల అస్తిత్వమని, కోట్లాది ప్రజల గుండె చప్పుడైన జెండా తెలంగాణ గడ్డపై రాజకీయ సునామి సృష్టించిందని పేర్కొన్నారు.సైదాపూర్ మండలం గర్రెపల్లి గ్రామంలోని శివాజీ చౌరస్తాలో గ్రామ శాఖ అధ్యక్షుడు దోకిడి తిరుపతి ఆధ్వర్యంలో నూతన గద్దె నిర్మాణం చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ మాచమల్ల శ్రీకాంత్, ఉప సర్పంచ్ కౌడగాని వీరేశం, స్థానిక నాయకులు పాల్గొని గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పాలకుర్తి మండలంలోని బసంతనగర్, ఎల్కలపల్లి, కన్నాల, ఈశాల తక్కల్లపల్లి, పాలకుర్తి గ్రామాలలో కూడా వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి గ్రామ అధ్యక్షులు గులాబీ జెండాను ఆవిష్కరించారు. 2001లో కేసీఆర్ స్థాపించిన పార్టీ అనేక ఆటుపోట్లను ఎదుర్కొని బంగారు తెలంగాణ సాధనలో సఫలమైందని నాయకులు గుర్తుచేశారు.ఉప్పునుంతల, గర్రెపల్లి, పాలకుర్తి ప్రాంతాల్లో జరిగిన ఈ వేడుకలు బీఆర్ఎస్ పార్టీ శక్తి, ప్రజల విశ్వాసాన్ని మరోసారి ప్రతిఫలించాయి.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను విడుదల చేయాలని నిరసన



**ఉప్పునుంతల, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మండలంలో గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షుడు ఆలూరి రమేష్, కార్యదర్శి కలమండల సుల్తాన్ మాట్లాడుతూ వేసవికాలంలో పని భారాన్ని తగ్గించాలని, కార్మికులకు యూనిఫామ్స్ అందించాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నాగరాజు మాట్లాడుతూ పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఆన్లైన్‌లో నమోదు కాని కార్మికులను నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కృష్ణారెడ్డి, బొల్లు భీమయ్య, వంగూరి వెంకటస్వామి, చిక్కుడు రామచంద్రయ్య, ఆలూరి రాజలింగం, కలమండల దాసు, నవనీత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం





**హయత్‌నగర్, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం, భద్రత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు. ఆర్టీసీ సమ్మెకు సీఎం సానుకూలంగా స్పందించి, ఉద్యోగుల డిమాండ్లను తీరుస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో హయత్‌నగర్ డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి ఆయన రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "38300 మంది ఆర్టీసీ కార్మికులు త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొందుతారు. పీఆర్సీ, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ ప్రయోజనాలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఉంటాయి" అని తెలిపారు. సమ్మె విరమించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో హయత్‌నగర్ డిపో ఆర్టీసీ ఉద్యోగులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనుల పండువగా బీరప్ప స్వామి కల్యాణం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గ్రేటర్ హైదరాబాద్ ఆదిబట్ల 55వ డివిజన్‌లో సోమవారం శ్రీ బీరప్ప స్వామి--కమరావతి దేవి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కురుమ కుల ఆచారం మేరకు ఒగ్గు కళాకారులు ఒగ్గు కథ చెప్పి భక్తులను అలరించారు. ఉదయం ఆలయం నుంచి స్వామివారిని గద్దెపైకి చేర్చి కల్యాణం నిర్వహించగా, ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. సోమవారం జరిగిన కల్యాణం కనుల పండువగా సాగింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, "కురుమలు తరచూ ఇలాంటి ఉత్సవాలు జరపడం అభినందనీయము. బీరప్ప స్వామి పండుగకు పురాతన కాలం నుంచి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది" అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈగ మల్లేశం



**వరంగల్, ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం శ్రీ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చారిత్రక భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో అంగరంగ వైభవంగా భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు సోమవారం తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. సోమవారం ఏకాదశి పర్వదినాన ఉదయం వరంగల్, హన్మకొండ జిల్లాల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మేళా తాళాలతో అమ్మవారికి పట్టు వస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించారు. మహిళలు అమ్మ వారికి కుంకుమపూజ నిర్వహించారు. నిత్య పూజతో ప్రారంభమైన పూజ కార్యక్రమాలు చతుష్టనార్చన, హరిద్రోక్షవం, బలి ఉత్సవం నిర్వహించిన అనంతరం అమ్మ వారిని అలంకరించి భక్తుల దర్శనానికి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ ఉత్సవ కార్యక్రమానికి వద్నాల నరేందర్, అడెపు రవీందర్, బచ్చు ఆనందం, గోరంట్ల రాజు, బేతి అశోక్, బత్తుల రమేష్ బాబు, కుసుమ శ్యామ్, రాజేందర్, వేణు, సమ్మయ్య, కేదాసి వెంకటేశ్వర్లు, దిడ్డి రమేష్, తుమ్మ అశోక్, వేణుగోపాల్ పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాజులపాడలో
# కమిషన్ పర్యటన

**- బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని భరోసా**



**సంగారెడ్డి, ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** భూమి వివాదం నేపథ్యంలో రైతు శ్రీ ఆర్. మాధవ్‌రావు ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యవసాయ & రైతు సంక్షేమ కమిషన్ సోమవారం గాజులపాడ గ్రామాన్ని సందర్శించి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టింది. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన కమిషన్ ప్రతినిధులు వారి వేదనను విన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో సమావేశమై ఘటనకు దారితీసిన పరిస్థితులపై వివరాలు సేకరించారు. ఈ పర్యటనలో కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, సభ్యులు కె.వి.ఎన్. రెడ్డి, భూమి సునీల్ పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాజరై పరిస్థితులను సమీక్షించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతు జీవనాధారానికి భూమి యాజమాన్యం కీలకమైనది. అలాంటి అంశంలో అక్రమాలు చోటుచేసుకోవడం అత్యంత దురదృష్టకరమని కమిషన్ అభిప్రాయపడింది. నకిలీ సాక్షులతో భూమి రిజిస్ట్రేషన్ జరగడం, సమస్య పరిష్కారం కోసం బాధిత రైతు పలుమార్లు అధికారులను ఆశ్రయించినప్పటికీ స్పందన లేకపోవడం తీవ్ర ఆవేదనకు గురిచేసిందని పేర్కొంది. ఘటనపై కమిషన్ స్పష్టమైన సూచనలు చేసింది. భూమి వివాదంపై సమగ్ర విచారణ చేపట్టాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు ఆదేశాలు జారీ చేయాలని కోరింది. నకిలీ పత్రాలతో జరిగిన రిజిస్ట్రేషన్ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి, అన్ని విధాలుగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. భూమి రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యత పెంచేలా తక్షణ సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని కమిషన్ స్పష్టం చేసింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని హెచ్చరించింది. గాజులపాడ ఘటన రైతుల భూమి భద్రతపై మళ్లీ అనేక ప్రశ్నలను లేవనెత్తింది. రైతు హక్కులను కాపాడడంలో వ్యవస్థ విఫలమైతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. రైతు కష్టానికి రక్షణ కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా మారాల్సిన సమయం ఇదేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

- ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట, ఏప్రిల్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ అన్నారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలంలోని చంద్రుతండ , రాంధాన్ తండ గ్రామాలలో పిఏసిఎస్(పాక్స్), వర్ధన్నపేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు ఆర్థికంగా నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే మద్దతు ఇచ్చి దాన్యాన్ని కొనుగోలు చేయడం తో పాటు సీజన్ కు ప్రభుత్వానికి 5000 కోట్ల నష్టం వస్తున్నప్పటికీ రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలుకు 23000 కోట్లు, మక్కల కొనుగోలుకు 5000 కోట్లు ప్రభుత్వం రుణంగా తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా దాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకొని మద్దతు ధరకు దాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం జిల్లా నాయకులు మరుపట్ల సాయికుమార్, చంద్రు తండా సర్పంచ్ భూక్యా లీలా రవి నాయక్ , రాంధాన్ తాండ సర్పంచ్ గూగులోత్ వెంకన్న , మాలోత్ చిట్టి బాబు, మాజీ ఎంపీటీసీ గూగులోత్ సరోజ, కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గూగులోత్ కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ గూగులోత్ గోపాల్, గూగులోత్ ఈర్యా, మాజీ ఎంపీటీసీ గూగులోత్ మంగు లాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడులో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



ఎలిగేడు లో జెండా ఆవిష్కరిస్తున్న మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి



లాలపల్లెలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**ఎలిగేడు, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా అవుతారు" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి--మోహన్ రావు, సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, నాయకులు తంగెల్ల కుమార్, న్యాతరి పోచయ్య, బాసంపల్లి వినోద్, బద్దం తిరుపతిరెడ్డి, భూసారపు రమేశ్ గౌడ్, బాసంపల్లి రాజేశం, బోయిని సత్యం, కవ్వంపల్లి నారాయణ, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా తిరుక్కళ్యాణోత్సవం



**ఎలిగేడు, ఏప్రిల్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని ముప్పిరితోట గ్రామంలో వెలసియున్న శ్రీ మదలమేల్మంగా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి తిరుక్కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఉదయం మృతసంగ్రహణం, అంకురార్పణం, గరుడహోమం, తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి తిరుక్కళ్యాణం అనంతరం స్థాళీపాక హోమం, బలిహారం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు మే 3 వరకు కొనసాగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందారు.

# బిజినెస్

## అల్ట్రాటెక్ లాభం 3 వేల కోట్లు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27**
అల్ట్రాటెక్ సిమెంట్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.3,000 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది.అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.2,474.79 కోట్ల లాభంతో పోలిస్తే రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.25,799 కోట్లకు ఎగబాకింది

## రోల్స్-రాయిస్‌తో సిగ్మా జట్టు

**హైదరాబాద్,**




రాష్ట్రానికి చెందిన సిగ్మా అడ్వాన్స్‌డ్ సిస్టమ్.. రోల్స్-రాయిస్‌తో జట్టుకట్టింది. ఇరు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా సిగ్మా ఏరోస్పేస్ సిస్టమ్‌కు సంబంధించిన కీలక విడిభాగాలు తయారు చేయడంతోపాటు సరఫరా చేయాల్సి వుంటుందని పేర్కొంది.ఈ ఒప్పందం విలువ రూ.3,800 కోట్ల స్థాయిలో ఉంటుందని అంచనా. అంతర్జాతీయ వ్యాపార విస్తరణలో భాగంగా రోల్స్-రాయిస్‌తో జట్టుకట్టినట్టు, తద్వారా గ్లోబల్ మార్కెట్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి దోహ దం చేయనున్నదని కంపెనీ సీఈవో, ఈడీ సునీల్ కుమార్ తెలిపారు.

## కదంతొక్కిన సూచీలు.
## సెన్సెక్స్ 639, నిఫ్టీ 195 పాయింట్ల లాభం

**ముంబై,**
: దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనాలకు బ్రేక్ పడింది. బ్లూచిప్ సంస్థలైన రిలయన్స్, సన్‌ఫార్మా షేర్లకు మదుపర్ల నుంచి లభించిన మద్దతుతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు సూచీల్లో జోష్ పెంచాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు త్వరలో తగ్గుముఖం పట్టే అవకాశాలున్నట్టు వచ్చిన వార్తలు మదుపర్లను కొనుగోలు వైపు నడిపించాయి. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా ఎగబాకిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 639.42 పాయింట్లు లాభపడి 77,303.63 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 194.75 పాయింట్లు అందుకొని 24,092.70 వద్ద స్థిరపడింది.

**రిలయన్స్ షేరు జోరు**
గత త్రైమాసికంలో నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించినప్పటికీ రిలయన్స్ షేరు భారీగా పుంజుకున్నది. బ్లూచిప్ సంస్థల షేర్లలో అత్యధిక విలువ కలిగిన రిలయన్స్ షేరు ఇంట్రాడేలో మూడు



శాతానికి పైగా లాభపడిన షేరు చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 2.88 శాతం అందుకొని రూ.1,365.95 వద్ద ముగిసింది. అటు ఎన్ఎస్ఈలోనూ 2.86 శాతం ఎగబాకి రూ.1,365.80 వద్ద స్థిరపడింది. దీంతో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.51,837.41 కోట్లు పెరిగి రూ.18,48,477.13 కోట్లకు చేరుకున్నది.

-సన్‌ఫార్మా షేరు 7 శాతం ఎగబాకి టాప్ గెయినర్‌గా నిలిచింది. అమెరికాకు చెందిన ఆర్గానన్ అండ్ కో సంస్థను కొనుగోలు చేయనున్నట్టు ప్రకటించడంతో షేరు ధర రివ్వున ఎగిసింది.

-అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టీపీసీ, హెచ్‌సీఎల్, టీసీఎస్, టాటా స్టీల్, కొటక్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, మారుతి, ఇన్ఫోసిస్ షేర్లు ఒక్క శాతంకు పైగా బలపడ్డాయి.

-వీటితోపాటు ఎస్బీఐ, ఎల్అండ్‌టీ, ఇండిగో, టైటాన్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభపడ్డాయి.

హెచ్‌యూఎల్, ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, ట్రెంట్, బీఈఎల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు 3 శాతం వరకు నష్టపోయాయి.

-అన్ని రంగాల షేర్లు కదంతొక్కాయి. యుటిలిటీ రంగ షేరు అత్యధికంగా 2.50 శాతం లాభపడగా, హెల్త్‌కేర్ 2.43 శాతం, ఐటీ 2.41 శాతం, రియల్టీ 2.35 శాతం, పవర్ 2.05 శాతం, సర్వీసెస్ 1.92 శాతం చొప్పున బలపడ్డాయి.

## యూకో బ్యాంక్ లాభం 801 కోటు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 27**
ప్రభుత్వరంగ సంస్థ యూకో బ్యాంక్ ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను రూ.801 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.653 కోట్ల లాభంతో పోలిస్తే 22.66 శాతం వృద్ధిని కనబరిచింది. లాభాల్లో భారీ వృద్ధిని కనబరిచిన బ్యాంక్ ఆదాయం మాత్రం రూ.8,137 కోట్ల నుంచి రూ.7,365 కోట్లకు తగ్గినట్టు పేర్కొంది. దీంట్లో వడ్డీల మీద వచ్చే ఆదాయం రూ.6,656 కోట్లుగా ఉన్నది.మరోవైపు, ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా సమావేశమైన బ్యాంక్ బోర్డు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకూ 44 పైసలు లేదా 4.40 శాతం డివిడెండ్‌ను ప్రకటించింది. సమీక్షకాలంలో బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 2.69 శాతం నుంచి 2.17 శాతానికి తగ్గగా, నికర ఎన్‌పీఏ 0.5 శాతం నుంచి 0.27 శాతానికి దిగొచ్చింది. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో క్యూఐపీ, ఎఫ్‌పీవోతోపాటు ఇతర రూట్లలో రూ.2,700 కోట్ల నిధులను సేకరించడానికి బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మార్చి చివరినాటికి బ్యాంక్ మొత్తం వ్యాపారం రూ.5,90,314 కోట్లుగా నమోదైంది. ప్రస్తుతం బ్యాంక్




దేశవ్యాప్తంగా 3,412 శాఖలను నిర్వహిస్తున్నది.

# స్పోర్ట్స్

## ధోనీ రికార్డును అధిగమించిన రింకూ సింగ్

ఐపీఎల్ 2026 సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ ఫినిషర్ రింకూ సింగ్ తన బ్యాట్‌తో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన పోరులో రింకూ సింగ్ అసాధారణ ఇన్నింగ్స్ ఆడి ఏకంగా మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఉన్న 15 ఏళ్ల నాటి రికార్డును బద్ధలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 51 బంతుల్లోనే 7 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 83 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కష్టాల్లో ఉన్న జట్టును సునీల్ నరైన్ తో కలిసి ఆదుకున్న రింకూ, కోల్‌కతా స్కోరును 150 మార్కు దాటించడంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ చరిత్రలో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా రింకూ సింగ్ ఇప్పుడు అగ్రస్థానానికి చేరుకున్నాడు. గతంలో ఈ రికార్డు ఎంఎస్ ధోనీ పేరిట ఉండేది. 2011లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో ధోనీ ఆరో స్థానంలో వచ్చి 40 బంతుల్లో 70 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. సరిగ్గా 15 ఏళ్ల తర్వాత రింకూ సింగ్ 83 పరుగులతో ఆ రికార్డును తుడిచిపెట్టేశాడు. రింకూ నిలకడైన ఆటతీరు, ప్రెజర్ లో కూడా సిక్సర్లు బాదగలిగే సామర్థ్యం కేకేఆర్ జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్ గా మారింది. ఒకవైపు రింకూ సింగ్ రికార్డుతో క్రికెట్ ఫ్యాన్స్ ఖుషీ అవుతుంటే, మరోవైపు



చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు కోలుకోలేని వార్త అందింది. ఎంఎస్ ధోనీ ఐపీఎల్ 2026 సీజన్ లో ఆడే విషయంలో ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. వార్మప్ మ్యాచ్ సమయంలో ధోనీకి కాలి కండరాల గాయం తిరగబెట్టడంతో అతను మైదానంలోకి అడుగుపెట్టడం మరింత ఆలస్యం కానుంది. ఈ విషయాన్ని చెన్నై హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ అధికారికంగా ధృవీకరించాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు సీఎస్‌కే ఆడిన ఎనిమిది మ్యాచ్‌లకు ధోనీ దూరంగా ఉన్నాడు. ధోనీ ఆడటానికి చాలా ఆసక్తిగా ఉన్నాడని, కానీ కాలి గాయం చాలా ఇబ్బంది పెడుతోందని ఫ్లెమింగ్ తెలిపాడు. ఒకవేళ కోలుకోకముందే అతను మైదానంలోకి దిగి మళ్ళీ గాయం పెద్దదైతే ఇక ఈ సీజన్ కే దూరం కావాల్సి వస్తుందని, అందుకే తాము చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నాడు. ఒక వార్మప్ గేమ్ లో ప్రాక్టీస్ చేస్తుండగా మళ్ళీ నొప్పి మొదలైందని, ప్రస్తుతం అతను టీమ్ ఫిజియోలతో కలిసి వర్క్ చేస్తున్నాడని తెలిపాడు. అంతా సవ్యంగా జరిగితేనే అతను తుది జట్టులోకి వస్తాడని, ప్రస్తుతానికి మాత్రం అతని రాకపై క్లారిటీ లేదని ఫ్లెమింగ్ మీడియా సమావేశంలో వివరించాడు. ముంబై ఇండియన్స్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌కు ముందు చెన్నై జట్టుకు ఐదు రోజుల విరామం లభించింది. ఈ సమయంలో ధోనీ కోలుకుంటాడని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రాక్టీస్ సెషన్లలో ధోనీ వికెట్ కీపింగ్ డ్రిల్స్ చేస్తూ కనిపించడం చూసి, అతను త్వరలోనే వస్తాడని అందరూ అనుకున్నారు. కానీ ఫ్లెమింగ్ ఇచ్చిన తాజా అప్‌డేట్ ప్రకారం ధోనీ రీఎంట్రీ ఇప్పుడప్పుడే ఉండేలా కనిపించడం లేదు. రింకూ రికార్డుతో కేకేఆర్ పండగ చేసుకుంటుంటే, ధోనీ లేని లోటుతో సీఎస్‌కే శిబిరం ఆలోచనలో పడింది.

## ఓటమితో ముగించిన అమ్మాయిలు





**బెనోని**
మరికొద్దిరోజుల్లో ఇంగ్లండ్ వేదికగా జరుగబోయే మహిళల టీ20 ప్రపంచకప్‌నకు సన్నాహకంగా దక్షిణాఫ్రికాతో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌ను భారత జట్టు ఓటమితో ముగించింది. తొలి మూడు మ్యాచ్‌ల్లో ఓడి సిరీస్ కోల్పోయిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన.. నాలుగో మ్యాచ్‌లో గెలిచినా ఇరుజట్ల మధ్య సోమవారం జరిగిన ఐదో టీ20లో 23 పరుగుల తేడాతో ఓటమిని మూటగట్టుకుంది. తొలుత దక్షిణాఫ్రికా.. కెప్టెన్ లారా వోల్వార్ట్ (56 బంతుల్లో 92 నాటౌట్, 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) పోరాటంతో 20 ఓవర్లకు 6 వికెట్లు నష్టపోయి 155 రన్స్ చేసింది.భారత బౌలర్లలో రేణుకా (2/21), శ్రీ చరణి (2/22), దీప్తి (2/37) తలా రెండు వికెట్లు పడగొట్టారు. స్వల్ప ఛేదనే అయినప్పటికీ ఉమెన్ ఇన్ బ్లూ.. నిర్ణీత ఓవర్లలో 132/8 వద్దే ఆగిపోయింది. ఫల్మలి (40), రిచా ఘోష్ (25 నాటౌట్) పోరాటం సరిపోలేదు. ఈ గెలుపుతో సిరీస్‌ను దక్షిణాఫ్రికా 4-1తో గెలుచుకుంది. సిరీస్‌లో 330 పరుగులు చేసిన వోల్వార్ట్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులూ దక్కాయి.

## ఫొటోకు రూ.100 తీసుకుంటా'..

### అభిమానులపై ప్రాంక్ చేసిన వైభవ్..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో వీరకొట్టుడుతో వైరలవుతున్న వైభవ్ సూర్యవంశీ ఆటకు సలాం కొడుతున్నారంతా. ప్రపంచస్థాయి బౌలర్లకు చుక్కలు చూపిస్తున్న ఈ కుర్రాడు ఎక్కడ కనపడినా సెల్ఫీ ప్లీజ్.. ఒక్క ఫొటో అని అభిమానులు గుమికూడుతున్నారు. పదిహేనేళ్లున్న వైభవ్ తన వయసుకు తగ్గ అల్లరితో ఆశ్చర్యపరుస్తున్నాడు. అందులో భాగంగానే తనతో ఫొటో దిగేందుకు వచ్చిన వాళ్లతో నేను రూ.100 తీసుకుంటా అని ఈ చిచ్చరపిడుగు చెప్పాడు.రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీని విమానాశ్రయంలో ఇద్దరు చిన్నారులు ఫొటో అడిగారు. అందుకు అతడు 'బ్రదర్ నేను ఫొటోకు డబ్బులు తీసుకుంటా. నేను నిజయతీగానే చెబుతున్నా. నేను వంద రూపాయలు తీసుకుంటా' అని వారితో చెప్పాడు. అతడలా పైసలు తీసుకుంటా అనేసరికి ఆ చిన్నారులు




షాకయ్యారు. వెంటనే తమ తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి రూ.200 తీసుకొచ్చి.. వైభవ్‌కు ఇవ్వబోయారు.అయితే.. తనకు డబ్బులు వద్దని, ఆటపట్టించేందుకు తాను అలా చెప్పానని అన్నాడు. ఆ తర్వాత ఫొటో దిగి వారిని సంతోషపరిచాడీ ఐపీఎల్ స్టార్. రాజస్థాన్ యాజమాన్యం ఎక్స్‌లో ఈ వీడియోను పోస్ట్ చేసింది. ప్రస్తుతం నెట్టింట వైరలవుతున్న ఈ వీడియో చూసినవాళ్లంతా 'క్రికెట్‌లో స్టార్‌గా అవతరించిన వైభవ్‌లో కుర్ర చేష్టలు పోలేదు' అని ఫన్నీగా కామెంట్లు పెడుతున్నారు. పంతొమ్మిదో సీజన్‌లో 36 బంతుల్లోనే వేగవంతమైన శతకంతో రికార్డు నెలకొల్పాడు వైభవ్ సూర్యవంశీ. ఎనిమిది మ్యాచుల్లో ఈ విధ్వంసక ఆటగాడు 234.87 స్ట్రయిక్ రేటేతో 357 రన్స్ కొట్టాడు.భారత క్రికెట్‌లో శరవేగంగా దూసుకెళ్తున్న వైభవ్ సూర్యవంశీ ఆటకు రికార్డులు బద్ధలవుతున్నాయి. ఈ ఏడాది అండర్-19 వరల్డ్‌కప్‌లో భారీ శతకంతో టీమిండియాను గెలిపించిన వైభవ్.. ఐపీఎల్‌లో రెండో శతకం బాదేశాడు. పంతొమ్మిదో సీజన్‌లో బుమ్రా, సిరాజ్, కమిన్స్ లాంటి తోపు బౌలర్లను ఉతికేస్తున్న ఈ చిచ్చరపిడుగు 36 బంతుల్లో వంద కొట్టేశాడు. జైపూర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ ఐపీఎల్‌లో మూడో వేగవంతమైన సెంచరీ నమోదు చేశాడు